# మిసిమి

మాస పత్రిక

ఆగస్టు 1991 వెల రూ. 3



# 10th LOKSABHA POLL OUTCOME

**ANDAMANS (1)**

Turnout-66.36%
Cong.I(1) 50.38%
BJP(0) 4.85%
CPM(0) 44.14%
Others(0) 0.63%

**ANDHRA PRADESH (41/42)**

Turnout-56.35%
Cong.I(24) 45.83%
BJP(1) 9.64%
SJP(0) 1.05%
JD(0) 0.58%
CPI(1) 2.11%
CPM(1) 2.57%
TDP(13) 33.22%
BSP(0) 0.44%
Others(1) 4.55%

**ARUNACHAL (2)**

Turnout-49.86%
Cong.I(2) 69.64%
BJP(0) 6.16%
JD(0) 24.09%
Others(0) 0.29%

**ASSAM (14)**

Turnout-48.04%
Cong.I(7) 39.3%
BJP(3) 13.77%
SJP(0) 0.94%
JD(0) 7.65%
CPI(0) 2.82%
CPM(1) 7.02%
AGP(1) 18.02%
Others(2) 10.47%

**BIHAR(48/54)**

Turnout-45.50%
Cong.I(1) 22.47%
BJP(5) 18.99%
SJP(0) 5.78%
JD(28) 32.41%
CPI(7) 7.91%
CPM(1) 1.74%
JMM(6) 5.58%
BSP(0) 0.15%
Others(0) 4.30%

**CHANDIGARH (1)**

Turnout-56.98%
Cong.I(1) 37.66
BJP(0) 30.24%
SJP(0) 24.25%
JD(0) 2.90%
BSP(0) 4.95%

**D & N HAVELI (1)**

Turnout-63.93%
Cong.I(1) 62.40%
BJP(0) 35.77%
BSP(0) 1.83%

**DAMAN & DIU (1)**

Turnout-49.10%
Cong.I(0) 30.66%
BJP(1) 43%
JD(0) 3.68%
Others(0) 22.66%

**DELHI(7)**

Turnout-46.63%
Cong.I(2) 41%
BJP(5) 41.66%
SJP(0) 1.28%
JD(0) 14.72%
CPI(0) 0.10%
BSP(0) 0.96%
Others(0) 0.29%

**GOA(2)**

Turnout-41.53%
Cong.I(2) 56.88%
BJP(0) 15.4%
JD(0) 1.03%
CPI(0) 1.46%
MAG(0) 20.30%
BSP(0) 0.61%
Others(0) 4.33%

**GUJARAT(25/26)**

Turnout-41.03%
Cong.I(4) 28.83%
BJP(20) 52.09%
SJP(0) 0.58%
JD(0) 3.48%
JD-G(1) 13.68%
BSP(0) 0.02%
Others(0) 1.32%

**HARYANA(10)**

Turnout-57.98%
Cong.I(9) 41.08%
BJP(0) 11.23%
SJP(0) 28.19%
JD(0) 13.79%
BSP(0) 1.98%
Others(1) 3.74%

**HIMACHAL(4)**

Turnout-57.29%
Cong.I(2) 45.94%
BJP(2) 42.58%
SJP(0) 1.28%
JD(0) 6.93%
CPI(0) 0.73%
Others(0) 2.54%

**KARNATAKA (27/28)**

Turnout-48.22%
Cong.I(22) 43.69%
BJP(4) 28.07%
SJP(1) 4.24%
JD(0) 18.49%
CPI(0) 0.71%
CPM(0) 0.20%
BSP(0) 0.03%
Others(0) 4.57%

**KERALA (20)**

Turnout-73.93%
Cong.I(13) 38.12%
BJP(0) 4.01%
SJP(0) 0.13%
JD(0) 4.45%
CPI(0) 7.98%
CPM(3) 22.31%
MUL(2) 49.3%
KEC(0) 2.21%
RSP(0) 2.36%
KCM(1) 2.05%
BSP(0) 0.15%
Others(1) 10.69%

(Contd. on III Cover)

# మిసిమి

***"All that we are is the product of what we have thought,"* is *"We are what we think."*** – **Dammapada.**

సంపుటి 2 | ఆగస్టు 1991 | సంచిక 25

## విషయసూచిక

షష్టిపూర్తి చేసుకున్న కమ్యూనిజం – డా. ఇన్నయ్య

ఆనంద కుమార స్వామి – డా. సంజీవదేవ్

శ్రీ శ్రీ తో మధురవాణి – పురాణం సుబ్రమణ్య శర్మ

అద్వైతం-శంకరుడిదా-గౌడపాదుడిదా – రావిపూడి వెంకటాద్రి

పంచ్ – కి

జన్మదిన శుభాకాంక్షలు

ముఖచిత్రం

అటకెక్కనున్న
కామ్రేడ్ లెనిన్ శిలావిగ్రహం

వార్షిక చందా రూ.40/-

Printed, Published and Edited by Shri ALAPATI RAVINDRANATH for and at Kala Jyothi Process Pvt. Ltd., 1-1-60/5, Ifterkar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyd-20.

**Editorial NEST**
B-15, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500 034.

# Rising graf of Crime and Sex

## 'Crime and sex of the sake of money'

LONDON, June 30. –Eleven per cent of British men and 3% of women would commit murder for £1 million ($1.6 Million) if they knew they would get away with it, according to a public opinion survery, reports AP.

Many more would lie in pursuit of theft, tax evasion and sex or deny running over a neighbour's dog, the survey claimed.

An astonishing proportion of Britons are prepared to put morality to one side if they think it worth their while, said early editions of the Sunday Express which commissioned the survey on sex, crime and honesty from Market and Opinion Research International.

The survey said it put the questions to 1,112 adults on June 21.

The newspaper commented that if the figures wer scaled up into proportions of the population, 2.2 million men and 600,000 women would murder to become millionaires, a quarter of the country would lie to their partners on affairs with the opposite sex and 14 million would cheat the taxman out of £50,000 ($80,000) if they wouldn't be found out.

★ ★ ★ ★

★ In 1989, at least 16,683 women were molested in this country. Maharashtra beat Uttar Pradesh by re porting 2,805 such incidents.

★ At least 11,126 girls and women were kidnapped in 1989 in this country. Uttar Pradesh topped the list, accounting for 2,166 of these incidents.

★ Dowry deaths have risen nearly twofold from 2,209 in 1988 to 4,006 in 1989. Uttar Pradesh has the worst record with 1,364 dowry deaths, which is a third of the all-India total.

★ In 1989, at least 7,856 women were raped in the country. Uttar Pradesh topped the list with 1,363 incidents of rape.

★ ★ ★ ★

## Reaction Formation

Woman who fear sex drives occasionally become nuns. A Man suffering with most feared impuless of *Killing* may just become or wish to be a policeman

Rape removes repists feelings of constant inferiority or disturbed adolosence.

# షష్టిపూర్తి చేసుకున్న కమ్యూనిజంలో లెనిన్ పాత్ర

- డా॥ యన్. ఇన్నయ్య

విప్లవంతో కాపురం చేసిన లెనిన్, మార్క్సిజాన్ని తన వూపిరిగా భావించాడు. లెనిన్ అనేది 1901లో ఆయన పెట్టుకున్న మారుపేరు. అదే చరిత్ర ప్రసిద్ధంగా నిలచింది. అటువంటి లెనిన్‌కు చరిత్రలో స్థానం ఏమిటి అని నిర్ధారిస్తున్నారు. లెనిన్ గొప్పతనానికి ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదు. మార్క్సిజానికి ఆచరణ అనేది ఎలా వుంటుందో చూపిన లెనిన్, ఒకే దేశంలో కమ్యూనిజాన్ని అమలుపరచి కూడా, కళ్ళు తెరిపించాడు.

లెనిన్ కొందరికి ప్రజాస్వామికవాది కాగా, చరిత్రలో నిజాలు తెలిసిన వారికి 20వ శతాబ్దపు నరహంతకులలో ఆద్యుడు. లెనిన్ సంగీతప్రియుడు, చదరంగం యిష్టం, స్కేటింగ్ ఆడేవాడు. విప్లవం కోసం అవన్నీ వదులుకున్నాడు. మతాన్ని సంపూర్ణంగా తృణీకరించిన లెనిన్ 1870లో ఓల్గా నదీ తీరాన సింబ్రిస్క్‌లో పుట్టాడు. వ్లాడిమర్ ఇలిక్ ఉల్యనోవ్ అనేది అసలు పేరు. జారు చక్రవర్తిపై కుట్ర పన్నాడనే పేరిట పెద్దన్న అలెగ్జాండ్రిన్ ఉరితీతకు గురికాగా లెనిన్ కాజన్ యూనివర్సిటీకి వెళ్ళి విప్లవవాదిగా రాటుతేలాడు. నిషేధించిన పుస్తకాలు రహస్యంగా చేరవేస్తుండగా పట్టుబడి సైబీరియాలో మూడేళ్ళ ప్రవాస శిక్ష అనుభవిస్తూ, అక్కడే క్రుపస్కాయను పెళ్ళాడాడు.

లెనిన్ ఒక విప్లవవాదిగా రష్యాలో కమ్యూనిస్టు పార్టీ నుండి బోల్షివిక్ శాఖను ఏర్పరచి, దానికి నాయకుడుగా తిరుగులేకుండా చలామణి అయ్యాడు. ప్లెఖనోవ్ సృష్టించిన ఇస్క్రా అనే వ్యవస్థతో పైకి వచ్చిన లెనిన్, సిద్ధాంత కర్తగానూ ఆచరణవాదిగానూ సుప్రసిద్ధుడయ్యాడు. తనతో విభేదించే వారితో లెనిన్ రాజీపడలేదు. మార్క్సిజం బాగా అవగాహన చేసుకున్న భాష్యకారుడుగా లెనిన్ పేరు తెచ్చుకున్నాడు. అయినా చరిత్రలో మార్క్సిజాన్ని యిమడ్చడం సాధ్యం కాలేదు. 1905లో రష్యాలో విప్లవం విఫలం గావడం లెనిన్‌కు ఆశ్చర్యాన్ని కలిగించింది. 1914లో మొదటి ప్రపంచ యుద్ధాన్ని లెనిన్ వూహించలేదు. తీరా, రష్యాలో 1917లో వచ్చిన విప్లవం కూడా లెనిన్ వూహించింది కాదు! కాని, జరుగుతున్న సంఘటనల్ని తక్షణమే ఆకళింపు చేసుకొని, సమయస్ఫూర్తితో వ్యవహరించడం లెనిన్ సాహస కార్యక్రమంగా వుండేది. స్విజ్జర్లండ్ లో 1914లో ప్రవాసం వుంటూ రష్యాలో తీరుతెన్నులు గమనించిన లెనిన్ 1917లో సైతం రష్యా విప్లవాన్ని మార్క్సిస్టుగా అంచనా వేయలేకపోయాడు. అయినా విప్లవం విరుచుకపడింది. లెనిన్ ఆ అవకాశాన్ని వినియోగించుకున్నాడు.

లెనిన్ ముందు చూపుతో కమ్యూనిస్టు పార్టీలో శిక్షణ యిచ్చిన కార్తకర్తలు ఆయనకు అక్కరకు వచ్చారు. 1917 జూన్‌లో రష్యా కాంగ్రెసు సమావేశం జరిగితే, అందులో బోల్షివిక్‌లు 105 మంది మాత్రమే (822లో) ఆ తరువాత అక్టోబరులో జరిగిన కాంగ్రెసు సమావేశంలో

లెనిన్ కఠోర నిర్ణయాలు అవలంబించి, అధిక సంఖ్యాకుల్ని అణచివేసి, అల్ప సంఖ్యాకులతో అధికారాన్ని హస్తగతం చేసుకున్నాడు. అందులో మార్క్సిస్టు కార్మిక విప్లవం ఏదీ లేదు. అక్కడే లెనిన్ చరిత్ర మలుపు తిప్పి ప్రజాస్వామిక వ్యతిరేకిగా మార్క్సిస్టు తొలినియంతగా రష్యా అధిపతి అయ్యాడు. రష్యా చుట్టూ సోషలిస్టు వ్యతిరేకులున్నారనే నెపంతో నియంతృత్వానికి ఉచ్చు బిగించి, పార్టీలో శత్రు సంహరణకు ఉపక్రమించాడు. రెండు అవతారాలెత్తిన లెనిన్, ద్విపాత్రాభినయంలో కొందరికి ప్రజాస్వామిక ప్రియుడుగా కనిపించాడు. రహస్య చేకా సంస్థను పెట్టి హతమారుస్తున్నాడనే సంగతి సహచరులకే తెలియకుండా లెనిన్ దాచగలిగాడు.

లెనిన్ స్థాపించిన 'చేకా'అనే రహస్య సంస్థ 1920 నాటికే 20వేల మందిని వర్గ శత్రువు పేరిట హతమార్చింది. 1918 జనవరి నాటికి అధికారం చేపట్టిన లెనిన్ తన నియంతృత్వాన్ని కట్టుదిట్టం చేసుకున్నాడు.

ప్రపంచంలో మొట్టమొదటగా రష్యాలో లెనిన్ కమ్యూనిస్టు నేతగా అధికారంలోకి రావడంతో ఆయన ఆచరించిందే మార్గదర్శకంగా మారింది. లెనిన్ అలా చేయకపోతే కమ్యూనిజం పెత్తనంలో వుండేది కాదేమో అనుకున్నారు. అంతర్జాతీయ కమ్యూనిజంలో పెద్దన్నగా వ్యవహరించిన లెనిన్, అన్ని దేశాల కమ్యూనిస్టు పార్టీలూ తాను చెప్పినట్లు వినే విధంగా రూపొందించాడు. మార్క్సిజంతో పాటుగా లెనినిజం అనేది ఓంకార మంత్రంగా మారింది.

కమ్యూనిస్టు అధినేతగా లెనిన్, అధికారంలో స్టాలిన్‌ను తన వారసుడుగా తెచ్చి, ఎన్నో కీలక స్థానాలు కట్టబెట్టాడు. చివరి రోజుల్లో లెనిన్ జబ్బుతో బాధలు పడుతుండగా స్టాలిన్ తిరుగులేని నియంతగా మారాడు. ఆ విధంగా తొలి సోషలిస్టు దేశాన్ని లెనిన్ తన చేతుల మీదుగా నరరూప రాక్షసుడైన స్టాలిన్‌కు అప్పగించాడన్న మాట.

కమ్యూనిస్టు దేశాలలో వ్యవస్థలు కుప్పగూలి పోతుండగా, వాటికి ఆద్యుడైన లెనిన్ సైతం కాలగర్భంలోకి పోతున్నాడు. ఆయన విగ్రహాలు తొలగించడం అందుకు సూచన ప్రాయం మాత్రమే. కమ్యూనిస్టులు రాజ్యానికి వచ్చి, పేర్లు మార్చి విగ్రహాలు పెకిలించిన తీరును, నేడు వారికే గుర్తుండేట్లు చేస్తున్నారు. కమ్యూనిస్టు వ్యవస్థలో స్టాలిన్ ఖండనను కృశ్చేవ్ అధికారికంగా ఆరంభించగా, గోర్బచేవ్ పూర్తి చేశాడు. తొలుత లెనిన్ జోలికి రావడానికి జంకారు. రాను రాను సత్యాన్వేషణలో లెనిన్ కూడా విమర్శలకు గురికాక తప్పలేదు.

ప్రపంచంలో లెనిన్ స్థానం అద్వితీయం. ఆయన రాసింది, చెప్పింది, చేసింది చరిత్ర గతిని మార్చేసింది, ఇంకా చాలా దేశాల్లో లెనిన్ బ్రతికే వున్నాడు. కనుక లెనినిజానికి కాలం చెల్లిందనలేం. కాని వేరు పురుగు పట్టింది. అడుగు నుండీ కమ్యూనిజం మాడుకుంటూ వస్తున్నది. ''ఈగతి'' తార్కికతను ఎవరూ ఆపజాలక పోతున్నారు. మనుషులకు స్వేచ్ఛ లేకుండా అణచివుంచడం లెనిన్ చేసిన పెద్ద కమ్యూనిస్టు దోషంగా కనిపిస్తున్నది. యూరోప్‌లో లెనినిజం యిలా అవసాన దశకు వస్తుందని రాజకీయ జోస్యులు వూహించ లేకపోయారు.

# ఆనంద కెంటిష్ కుమారస్వామి

డా॥ సంజీవదేవ్

మిన్నులోని మేఘమాల, మన్నుమీది శైలమాల అందంగా ఉంటాయి కంటికి ఆనందం కలిగిస్తాయి మనసుకు.

వీటిని కళాకారుడు కాయితం మీద రూపకల్పన చేసినపుడు ఇంకా ఎక్కువ అందంగా ఉండి ఇంకా ఎక్కువ ఆనందం కలిగిస్తాయి.

మిన్నులోని వాటిని మన్నుమీది వాటిని మానవుడు నిర్మించలేదు; అవి స్వయం నిర్మితాలు. అదంతా ప్రకృతి. కాగితం మీద వాటిని మానవుడు నిర్మించాడు. ఇదంతా కళ.

కళాకారుడి ద్వారా ప్రకృతి రూపాంతరం చెందినపుడు కళ అవుతుంది.

ప్రకృతిలోని రూపాలకంటే కళలోని వాటి రూపాంతరాలు ఎక్కువ రమ్యంగా ఉంటాయి. కారణం ప్రకృతిలోని లోపాలు కళలో పూరించబడతాయి కనుక.

ఇదంతా రూపకళల విషయం. రూపకళలు ప్రధానంగా చిత్రం, శిల్పం.

దేశ దేశాలకు వాటి వాటి స్వీయ చిత్ర, శిల్పకళలు ఉన్నట్లే భారతదేశానికి కూడా ఉన్నాయి.

వీటి ప్రవక్తయే డా. ఆనంద కెంటిష్ కుమారస్వామి. జన్మించింది సింహళం (నేటి శ్రీలంక)లో 1877లో.

ప్రపంచంలో మేధావులు కానివారు చాలా ఎక్కువమంది ఉంటారు; మేధావులు తక్కువ మంది ఉంటారు; ఇక మహా మేధావులు చాలా చాలా తక్కువమంది ఉంటారు.

ఆనంద కుమారస్వామి మహామేధావి. ఆయన ప్రజ్ఞ బహుముఖమైంది. ఆయనలో సృజనశక్తి, సమీక్షాత్మక శక్తి సమపాళ్లలో ఉండినవి. విశ్లేషణ, సంశ్లేషణ పదునుకలిగి ఉండేవి. బహిరంగ అనుశీలన ఉన్నంతగానే అంతర్వీక్షణ కూడా ఉండేది.

ఆయన గొప్ప భాషావేత్త, వైవిధ్యంగల గ్రంథకారుడు. ఆర్ష సంప్రదాయం, ఆధునిక సంస్కృతి ఆయనలో సహజీవనం చేసేయి; ప్రాచ్య సభ్యతా, ప్రతీచ్య సభ్యతా కూడ కుమారస్వామిలో వికసించి ఉండేవి.

ఆయనకు తెలిసిన భాషలు: సంస్కృతం, ప్రాకృతం, హిందీ, ఫ్రెంచ్, డచ్, ఇటాలియన్, లాటిన్, తమిళం, సింగలీస్, స్పానిష్, ఫార్సీ, ఐస్‌లాండిక్, ఇంగ్లీష్ మొదలైన ప్రాచ్య ప్రతీచ్య భాషలు ఎన్నో.

ఆయన శరీరం ఎంత ఎత్తుగా, ఉజ్వలంగా ఉండేదో ఆయన ఆలోచనలు, ఆదర్శాలు, అనుభూతులు, అభిరుచులు, ఆచరణలు, రచనలు మొదలైనవి, అంతకంటే ఇంకా ఎంతో ఎత్తుగా, ఎంతో ఉజ్వలంగా ఉండేవి. ఆయన గొప్ప పర్యాటకుడు కూడ. ఆయన స్వయంగా ఏ మతానికీకీ కట్టుబడి ఉండక మతతత్వాలన్నిటినీ అధ్యయనం చేశాడు.

ఏయే తత్వాలను అధ్యయనం చేసినా ఆనంద కుమారస్వామి ప్రధానంగా కళా తాత్వికుడు, ప్రత్యేకించి భారతీయ చిత్ర, శిల్పరంగంలో. భారతీయ రూపకళల చరిత్రను గురించీ, కళా కృతుల మర్మజ్ఞతను గురించీ ఆయనకున్న అభిజ్ఞత అపారమైంది. ఆ విషయాల్లో ఆయన కొన్ని తన మౌలిక దృక్కోణాలను కూడ సృష్టించాడు.

తండ్రి సింహళ తమిళుడైన ముత్తు కుమారస్వామి; పాశ్చాత్య విద్యాపారంగతుడు; ఇంగ్లాడ్ లో బారిష్టరు చదువుతున్న దినాల్లో ఒక ఆంగ్ల వనితను వివాహమాడేడు. ఆమె తనయుడే ఆనంద కుమారస్వామి. ఆ తరువాత ఈయన పెళ్లి ఆడింది ఒక అమెరికన్ రమణిని.

పై అంతర్జాతీయ కుటుంబ రీతి ఆయనలోని అంతర్జాతీయ విశాల దృష్టికి బాగా తోడ్పడింది.

తన విద్యాభ్యాసమంతా కూడా ఇంగ్లాండ్ లోనే జరిగింది. తన అభిమాన విద్యలు భూగర్భ శాస్త్రం, వృక్షశాస్త్రం. వీటిలోనే ఆయన డి.ఎస్‌సి. పట్టాను పొందేడు లండన్ విశ్వవిద్యాలయంలో.

విచిత్రం ఏమంటే ఆయన చదువుతున్న వైజ్ఞానిక విద్య ఆయన కళాధ్యయనానికి ఏ మాత్రం అడ్డుపడక పైగా సహాయపడింది కూడా.

ఈ ఉన్నత విద్యానంతరం 1903–1906 ప్రాంతంలో సింహళంలోని Mineralogical Survey కి డైరెక్టర్ కూడ చేశాడు.

మానవులంతా ఒకటే నంటారు. ప్రతిమానవుడికీ రెండు కాళ్లు, రెండు చేతులు, రెండు కళ్లు, రెండు చెవులు మొదలైనవి ఉంటాయి. అంతవరకు మాత్రమే మానవులంతా ఒకటి, సందేహం లేదు. కాని ఎవరి ఆకృతి వారిది, ఎవరి ప్రకృతి వారిది, ఎవరి మనసు వారిది; ఆలోచనలు, వేదనలు, సంవేదనలు, ఆకాంక్షలు ఎవరి స్వంతాలు వారివే.

ఈ అర్థంలో చూస్తే మానవులంతా ఒకటి కాదు. వారి ప్రత్యేకత వారి వైవిధ్యంలోనే వారి వైరుధ్యంలోనే, వారి వైయక్తిక భిన్నత్వాలలోనే ఉన్నది.

మానవులు భిన్నులే కాని అభిన్నులు కారు. అయితే, వారిలో కొన్న సామాన్య సామ్యాలు లేక పోలేదు. అయినా, వారి ఏకత్వ నిరూపణకు అవి చాలవు.–

మానవులంతా ఒకటే అయి ఉన్నట్లయితే ఆనందకుమారస్వామి ఇంకా ఎందరో సామాన్యులుగా ఉన్న ఇతర కుమారస్వాములలో ఒకరై ఉండేవాడు. మానవులంతా ఒకటి కానందువల్లనే ఆనంద కుమారస్వామి ఆనందకుమారస్వామిగా ప్రకాశించాడు.

ఆనంద కుమారస్వామి తాను ఒక్కడు మాత్రమే నేమో!

ఏది ఏమైనా, ఆయనకు ఎంత మిథ్య అయిన అతిశయోక్తిని అంటించినా కూడా అది వాస్తవమైన స్వభావోక్తియే అవుతుంది.

70 సంవత్సరాలు జీవించి తన శరీరాన్ని ఆయన 1947లో అమెరికాలోని బోస్టన్‌లో వదలటం జరిగింది. కుమారస్వామి 70 సంవత్సరాల జీవితంలో తాను చేయకలిగిన దానికంటే ఎక్కువచేసి చూపేడు.

ఎక్కువ సంవత్సరాలు జీవిస్తే ఎక్కువ నెరవేరుస్తారని, తక్కువ సంవత్సరాలు జీవిస్తే తక్కువ నెరవేరుస్తారు అని నమ్మటం సమంజసం కాదు. తక్కువ సంవత్సరాలు బ్రతికి ఎక్కువ నెరవేర్చిన వారు, ఎక్కువ సంవత్సరాలు బ్రతికి తక్కువ నెరవేర్చిన వారు కూడ ఉన్నారు.

ఆనంద కుమారస్వామి జీవితంలో అటువంటి వైపరీత్యాలేమీ లేకుండా అవసరమైనంత కాలం బ్రతికి అవసరమైన మహత్కార్యాలను నెరవేర్చి వెళ్ళిపోయాడు. వయస్సుకు పనిని బలి ఇవ్వలేదు, పనికి వయస్సును బలి ఇవ్వలేదు.

ఎంత రచించాడు అయన? చాలా రచించాడు ఆయన. అసలు ప్రశ్న ఎంత రచించాడు అనేది కాదు. ఏమి రచించాడు, రచించింది ఎట్లా ఉన్నదనేదే.

కొందరు మహామహుల జీవితాల్లో రచించింది తక్కువ, రచించాలసింది ఎక్కువ ఉంటుంది. కాని ఆనందకుమారస్వామి జీవితంలో ప్రారంభించింది చాలా ఉంది; రచించింది చాలా తక్కువ ఉంది. ఆయన ఇంతవరకు ఏమి రచించాడో తెలుసుకుంటేకాని ఏమి రచించ లేదో తెలియదు.

కొందరు రచయితలు చమత్కారంగా అంటారు: తాము రచించిన రచనలకంటే రచించని రచనలు చాలా గొప్పవని.

కాని ఆనందకుమారస్వామి విషయంలో పై చమత్కారాన్ని ప్రయోగించాలసిన అవసరం లేదు. ఆయన రచించిన వాటిని పరిశీలిస్తే ఇంతకంటే ఎక్కువ మంచి రచనలు అవసరం ఉండవనిపిస్తుంది.

''ఓ అన్నమాచార్య, మీరు పాడిన పాటకంటే మీరు పాడని పాట అధిక మధురంగా ఉన్నది'' అని అంటే బహుశః అన్నమాచార్యుడు ఈ విధంగా జవాబు చెపితే బాగుండుననిపి స్తుంది: ''నేను పాడిన పాట మీకు ఆనందం కలిగించినందుకు సంతోషం. కాని నేను పాడని పాట మీకు అధికానందం కలిగించిన దంటే నాకు దుఃఖం వేస్తుంది. కారణం పాడిన పాట మాత్రమే సజీవులకు వినిపిస్తుంది కాని పాడని పాట నిర్జీవులకు మాత్రమే వినిపిస్తుంది. కనుక మీరంతా మృతులని తెలిసినందున దుఃఖిస్తున్నాను''.

దీన్నంతా ఆనందకుమారస్వామి వింటే ఆయన ఏమంటాడో తెలియదు మరి!

1947లోతన జీవన సంధ్యలో ఆయన తన అంతిమ జీవితాన్ని హిమాలయాల్లో గడపాలని నిర్ణయించుకొని తాను ఆ ప్రయత్నంలో ఉండగానే ఆయన హిమాలయ స్వప్నం చిరంత నంగా అమెరికాలోని బోస్టన్‌లోనే ఆవిరి అయిపోయింది.

ఎన్నిటినో చేసిన అధ్యయనం తాను చేస్తున్న కళాగవేషణ వీలున్నంత వరకు పరిపుష్టం చేసుకోటానికే. ఇందుకోసం ఆయన వేదాలను కూడా వివరంగా అనుశీలన చేశాడు.

ఆయన దృష్టి అంతర్జాతీయతా బద్ధమైనప్పటికీ జాతీయ వికాసం ద్వారానే అంతర్జాతీ యతకు పుష్టికలుగుతుందని నమ్మేవాళ్లలో ఆయనొకడు.

సింహళంలో తాను ఉద్యోగం చేస్తున్న రోజుల్లో, అంటే 1903–1906లో సింహళం తన స్వజాతీయ సంస్కృతీ సభ్యతలను చిన్నచూపు చూస్తూ పాశ్చాత్యమైన దాన్నంతా తనదిగా చేసుకోటంలో ఆనందం పొందసాగింది. సింహళత్వం అనేది ఎక్కడా భావంలో కాని, స్వభావంలో కాని, మాటలోకాని, వేషంలోకాని, విద్యా విధానంలో కాని, కళల్లోకాని కనిపించకుండా వినిపించకుండా పోయింది.

జీవితాన్ని బలీయంగా అక్రమించిన ఈ పాశ్చాత్య వ్యామోహాన్ని కుమారస్వామి సహించ లేక పోయినాడు. సింహళం ఆ రోజుల్లో ప్రాచ్యంలో ఉన్న పాశ్చాత్య దేశమైపోయింది. తమ దేశపు చిత్ర, శిల్పసంపదలను గురించీ, మాతృభాషా, సాహితీ ఔన్నత్యాలను గురించీ ఏ మాత్రమూ శ్రద్ధ లేకుండాపోవటమే కాక వాటి మీద చిన్న చూపుకూడ ఏర్పడింది.

ఇటువంటి దురవస్థను చూచి సహించలేక దీని పునరుద్ధరణకు నడుం బిగించాడు. ఆ సందర్భంగానే "Ceylon National Review" ను ప్రారంభించి దాని ద్వారా ప్రజల్లో జాతీయతా చైతన్యాన్ని మేల్కొల్ప సాగేడు.

ఈ జాతీయతా చైతన్య ఉద్యమమే ఆయనను క్రమేణ భారతీయ రూపకళల ప్రేమికునిగా, భారతీయ శిల్పశాస్త్రజ్ఞునిగా మలిచింది.

ఆయన అధ్యయించింది విజ్ఞానశాస్త్రాలను, చివరకు అనుశీలించింది శిల్పశాస్త్రాలను! ఆ వైజ్ఞానికునిలో రూపొందేడు కళాభిజ్ఞుడు, రూపమర్మజ్ఞుడు. ఆయన తన శిల్పసమీక్షల్లో ప్రదర్శించిన ప్రజ్ఞ శిఖరాగ్రమైంది. శిల్పతత్వాన్ని ఆయన అనేక దృక్కోణాలతో సమీక్షిం చాడు.

రసం, రూపం గురించిన ఆయన అభిజ్ఞత అద్భుతం. విశ్వ విఖ్యాత శిల్పమర్మజ్ఞులంతా కూడ ఆయన ప్రదర్శించిన వెచ్చని వెలుగులో తమ తమ చలినీ చీకటినీ పోగొట్టుకొన్నారు.

ఆయన వచనాలు శిల్పజగత్తులో ఉజ్వల ప్రవచనాలుగా నిలిచిపోయినవి.

భారతదేశాన్ని ఆ మహామహుడు ఒకటికంటే ఎక్కువ సార్లు సందర్శించటం జరిగింది.

ఆనందకుమారస్వామి భారతదేశంలో 1910లో పర్యటించి దాగి ఉన్న అనేక చిత్రాలను శిల్పాలను ప్రాచీనమైన వాటిని పైకి తీసి వాటిని పరిశోధించాడు.

పరిశోధించటం మాత్రమే కాక ఉత్కృష్టమైన భారతీయ కళాఖండాలను కూడా అనేకం సేకరించాడు. వాటిలో రాజపుత్ర, మొగల్ చిత్రాలు విలువైనవి అనేకం ఉన్నాయి.

అప్పుడు ఆనందకుమారస్వామి ఒక మంచి ప్రకటన చేశాడు. ఆ ప్రకటనను అప్పటి భారతీయ ప్రముఖులు ఆదరించి ఉన్నట్లయితే కుమారస్వామి సేకరించిన అమూల్యమైన కళా సంగ్రహం భారతదేశంలోనే ఉండిపోయేది.

ఆ ప్రకటన ఏమంటే కాశీ నగరంలో ఒక మ్యూజియాన్నీ, చిత్రశాలనూ నిర్మిస్తే తన అమూల్యమైన కళా సంగ్రహాన్ని యావత్తూ వాటికి ఇచ్చి తాను అక్కడే ఉండిపోతానని.

కాని మన పెద్దలు ఆయన ప్రకటనకు ప్రతిస్పందన ఇవ్వనందున ఆయన సంగ్రహించిన భారతీయ కళా సంపద యావత్తు అమెరికాలోని బోస్టన్ నగరానికి తర్లింది. బోస్టన్ మ్యూజియం యజమానులు ఒక నూతన శిల్పశాలను నిర్మించి ఆ భారతీయ కళా సంగ్రహాన్ని అందులోకి తీసుకోవటంతోపాటు ఆనందకుమారస్వామిని కూడా శాశ్వతంగా అందులోనే ఉంచేసుకొన్నారు.

ఈ విధంగా భారతీయుల అశ్రద్ధ మూలంగా ఆనంద కుమారస్వామి, ఆయన శ్రమపడి సేకరించిన అద్భుత భారతీయ చిత్రాలు భారతభూమికి 'శాశ్వతం'గా దూరమైపోయాయి!

అటువంటి అనుపమ చిత్ర, శిల్పసంపద భారతదేశాన్ని వదలి విదేశానికి పోయినందున భారతదేశానికి తీరని నష్టం వాటిల్లిన మాట నిజమే కాని ఆ ఘటన ద్వారా భారతీయ కళా ప్రతిష్ఠకు విస్తృతమైన లాభం కూడ కలిగింది.

ఏ దేశపు కళాకృతులు ఆ దేశంలోనే ఉండిపోతే వాటి విలువలు ఆ దేశంలోనే ఉండిపోయి వాటి విలువలు ఇతర దేశాలకు తెలిసే అవకాశాలుండకుండా పోతాయి. చీనా దేశపు ప్రకృతి చిత్రాలు క్రిందటి శతాబ్దంలో పాశ్చాత్య దేశాలకు వలస పోనట్లయితే నేడు అవి అంతగా ప్రఖ్యాతి పొందేవి కావు. అదేవిధంగా జపాన్‌వారి కలర్ ప్రింట్లు, భారతీయ శిల్పాలు, చిత్రాలు కూడ.

అయితే ఈ విషయానికి మరో ప్రక్క కూడా ఉంది. ఒక దేశపు కళాప్రతిష్ఠ పెరగటానికి ఆ దేశపు కళా సంపదను మరో దేశానికి అర్పించి కూచుంటే ఆ కళా సంపద మరో దేశంలో ఉండి ఉన్నా తమ దేశంలో మాత్రం లేకుండా పోతుంది.

తమకు ప్రియమైన వస్తువు ఇతర్ల చేతుల్లో ఉండిపోతే, అది ఇతర చేతుల్లో క్షేమంగా ఉన్నదనే సంతోషం కంటే తమ చేతుల్లో లేదనే బాధ ఎక్కువ తీవ్రంగా ఉంటుంది.

కనుక వాంఛనీయమైన పని ఏమంటే ప్రపంచంలోని వివిధ దేశాలు తమ తమ కళాకృతులను శాశ్వతంగా వదలుకోకుండా ఆయా దేశాల్లో అప్పుడప్పుడు ప్రదర్శనలు ఏర్పాటుచేస్తుం

డవచ్చు). ఇటువంటి సాంస్కృతిక వినియమం ద్వారా ఒక దేశపు కళల విలువ మరో దేశంలో వ్యాపించే అవకాశం వుంది.

బోస్టన్ మ్యూజియంలో కుమారస్వామి సాధించిన ఘనకార్యాలు జగద్విఖ్యాతిగాంచి నాయి. బోస్టన్ మ్యూజియం లోని ఆసియా దేశపు కళా సంపద మరెచ్చటా లేదు ఆ రోజుల్లో దానిలో 1917లో భారతీయ విభాగాన్ని ఏర్పరచారు.

కుమారస్వామి తన భారతీయ కళా సంగ్రహాన్ని దానికి సమర్పించక పూర్వం డాక్టర్ రాస్ కళా సంగ్రహం కొంత ఆ భారతీయ విభాగంలో ఉండేది. దానికి తోడు అద్వితీయమైన ఆనందకుమారస్వామి భారతీయ కళా సంగ్రహంతో అక్కడి భారతీయ విభాగం అద్భుతంగా ప్రకాశించ సాగింది.

భారతీయ కళల అన్ని శాఖలు కూడా అందులో స్థావరం ఏర్పరచుకొన్నాయి. చిత్రాలు, శిల్పాలు, పారిశ్రామిక కళలు, చేతి పనులు, జానపద కళలు, మొదలైనవన్నీ కూడా అందులో ఉండిపోయాయి. శాస్త్రీయ కళల వివిధ సంప్రదాయాలు ఆనంకుమారస్వామి నేతృత్వం క్రింద అందులో ఉంటుండటం జరిగింది.

ఆయన శాస్త్ర పాండితీ సహనత ఎండిపోయిన ఎడారి కాదు, నవనవోన్మేషమైన పచ్చికబయలు. ఆయనలో ఆ మొదటిది ఎదిగిన కొద్దీ రెండవ దాని పదును కూడా హెచ్చసాగింది. ఆయనలోని జటిల శాస్త్రజ్ఞుడు రసతన్మయుడు కూడ.

ఆయన చేసిన మహత్కార్యాల్లో ప్రత్యేకించి ఆంధ్రులు ఆనందించాలసింది - ఒకటుంది. కుమారస్వామి ఇంగ్లండులో ఉంటున్న రోజుల్లో అక్కడే ఉంటున్న మన దుగ్గిరాల గోపాల కృష్ణయ్యగారితో పరిచయం ఏర్పడింది.

మన ప్రాచీన నాట్య శాస్త్రాల్లో నందికేశ్వరుడు రచించిన ''అభినయ దర్పణ'' మనే విలువైన గ్రంథం ఒకటున్నది. దాన్ని ఇంగ్లీషులోకి అనువదించాలని కుమారస్వామి ప్రయత్నం. అయితే ఆ గ్రంథ రచన సంస్కృత భాషలో రచించబడినప్పటికీ అది సంస్కృత లిపి ( దేవ నాగరి)లో కాక తెలుగు లిపిలో రచించబడి ఉన్నది.

ఆనంద కుమారస్వామికి తెలుగు లిపితో పరిచయం లేదు. అందువల్ల ''అభినయ దర్పణ''కు చేయాలిసిన ఇంగ్లీషు అనువాదం సంకటంలో పడింది.

అయితే ఆ సంకటాన్నుంచి ఆయన్ను బయటికి తీయకలిగేదు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారు. తనకు తెలుగు లిపి తెలుసు కనుక కుమార స్వామికి చక్కగా తోడ్పడి నాడు మన గోపాల కృష్ణయ్య గారు.

కనుక ఆ నాట్య గ్రంథాన్ని వారుభయులూ కలిసి ఇంగ్లీషులోకి అనువదించి "The Mirror of Gesture" అని నామకరణం చేశారు.

సంస్కృతానికి తన మౌలిక లిపి దేవనాగరి ఉన్నప్పటికీ దాన్ని ప్రాంతీయ లిపులలో వ్రాసుకొంటుండే వారు. అదే విధంగా ''అభినయ దర్పణ'' తెలుగు లిపిలో వ్రాయబడి ఉంది.

కళను గురించిన కుమారస్వామి ఆలోచన, సమాలోచన, పర్యాలోచన ఒక ప్రత్యేక రీతిని, లోతును కలిగి ఉంటాయి. అవి చర్మపు లోతువరకు మాత్రమే పోయి ఆగక అడుగులోతుల వరకు చొచ్చుకపోయి ఉంటాయి.

అభావం ఏ విధంగా భావం అవుతుంది, భావం ఏ విధంగా రూపం అవుతుంది, రూపం

ఏ విధంగా రసం అవుతుంది. అనే ఆయన విశ్లేషణ మామూలు స్థాయిని దాటి ఉంటుంది.

ఆయన రచనలను బట్టి ఆయన కేవలం భారతీయ కళారాధకుడు అన్న భ్రమ జనిస్తుంది. కాని ఆయన అన్ని రచనలను లోతుగా అవగాహన చేసుకొంటే తెలుస్తుంది, ఆయన విశాలమైన విశ్వ కళారాధకుడని. తన "The Transformation of Nature in Art" అనే గ్రంథంలో 'The Theory of Art in Asia' వ్యాసంలో ప్రారంభమైన ఈ క్రింది వాక్యాలు తన సమన్వయ దృక్పథాన్ని సున్నితంగా అభివ్యక్తపరుస్తాయి.

"In the following pages there is presented a statement of Oriental aesthetic theory, based mainly on Indian and partly on Chinese sourees; at the same time, by means of noted and occasional remarks, a basis is offered for a general theory of art coordinating Eastern and Western points of view. Whenever European art is referre to by way of contrast and elucidation, it should be remembered that "European art" is of two very different kinds, one Christian and scholastic, the other post - Renaissance and Personal".

కొంత భారతీయ, మరికొంత చైనీయ సూత్రాల మీద ఆధారపడి ప్రాచ్య రసతత్వాన్ని గురించిన ఒక ప్రకటన ఇవ్వబడిందనీ, అదే విధంగా ప్రాచ్య పాశ్చాత్య దృక్పథాల మిలనాన్ని గురించి కూడా ఇవ్వబడిందని ఆయన అంటాడు. పాశ్చాత్య కళను రెండు ప్రధాన విభాగాలుగా చేయటం జరిగింది. ఒకటి క్రైస్తవం, శాస్త్ర పూర్ణం; రెండవది రినైజాన్స్‌కు తరువాతి కాలానిది, వైయక్తిక మైంది.

కుమారస్వామి ప్రాచ్యమనీ పాశ్చాత్యమనీ అనవసర ప్రభేదాలను సృష్టించ ప్రయత్నించ లేదు. ఆయన దృష్టిలో రెండూ గొప్పవే. రెంటిలోను గుణదోషాలుంటాయి. రెంటి భావావలీ, పదావళీ దేనికది గొప్పదే అని ఆయన విశ్వాసం. ఒక తీరులో ఒకటి గొప్ప దైతే మరో తీరులో రెండవది గొప్పది. గ్రీక్ శిల్పాల్లో దేహపుష్టి ప్రధానంగా గోచరిస్తే భారతీయ శిల్పాల్లో భావతుష్టి ప్రముఖంగా కనిపిస్తుంది. ఒక దానిలో వేగం ప్రధానమైతే రెండవ దానిలో లయ ప్రధానం. ఒక దాని దృష్టి పరిమితాల వరకే చూస్తుంటే రెండవ దానిది పరిమితాలను దాటి చూస్తుంది. ఈ విధంగా ఈ రెండు సంప్రదాయాలకు కూడా ఆయన సముచిత స్థానాలనిచ్చాడు.

ఒక దానిది భౌతికమనీ, మరో దానిది పరాభౌతికమనీ ఆయన సాంస్కృతిక రంగంలో సరిహద్దు రేఖలను గీయలేదు. విశ్వ సంస్కృతికి వివిధ దశలుంటాయనే వచిస్తాడు ఆనంద కుమారస్వామి.

ఆనంద కుమారస్వామి కళాకృతుల సౌందర్యాన్ని మౌనంగా ఆనందించి మాత్రమే ఊరుకొనే వాడు కాదు. ఆయనది 'మూకాస్వాదన' మాత్రమే కాదు, తాను ఆస్వాదించిన దాన్ని భాషలో అభివ్యక్తం చేసే వాడు, అందుకే ఆయన గ్రంథకర్త అయినాడు.

ప్రత్యేకించి కళా విషయాల మీద రచించిన ఆయన గ్రంథాలు వాటికవేసాటి. వాటి విషయ ప్రాధాన్యానికి తోడు రచనా శిల్పం ఎంతో హృద్యంగా ఉంటుంది. తన గ్రంథాల్లో ప్రధానమైనవి: Mediaeval Sinhalese Art, Indian Craftsman, Rajput Painting, The Dance of Siva, the Transformation of Nature in Art, Elements of Buddhist Iconography, History of Indian and Indonesian Art, Introduction to Indian Art, ఇంకా కొన్ని.

ఆయన ఇంగ్లీషు రచన ఒక సూక్ష్మమైన లాలిత్యాన్ని, ఒక స్థూలమైన గాంభీర్యాన్ని ఒక తార్కిక రీతిని, ఒక తాత్త్విక అభివ్యక్తిని కలిగి హృద్యమైన ఆయన స్వీయ శైలిలో ఆనందాన్నిస్తుంది. ఆలోచనను రేకెత్తిస్తుంది. కొన్ని కొన్ని గద్య కవితలుగా భాసిస్తాయి కొన్ని కొన్ని విషయాలను విశదీకరించేపుడు కొంత జటిలత కూడ వ్యక్తం కాక మానదు ఆయన శిల్ప నిర్మాత కాని చిత్ర నిర్మాత కాని కాదు; ఆయన సాహితీ నిర్మాత!

ఆయన కళా సమీక్ష ప్రత్యేకించి భారతీయమైనప్పటికీ అటు పాశ్చాత్య, ఇటు దూర ప్రాచ్య మైనవాటిలో కూడా ఆయన ప్రతిభ పైపైది కాదు.

పాశ్చాత్య కళాతత్వాన్ని తగినంతగా తనదిగా చేసుకొన్నాడు. భారతీయ కళాతత్వాన్ని అవసరానికి మించి అధ్యయనం చేసి అందులో ప్రోజ్వలంగా ప్రకాశించాడు.

చాలామంది మహామహులు చాలా విషయాల్లో భారత, పాశ్చాత్య సంస్కృతులలో మాత్రమే మునిగి తృప్తి చెందుతారు; దూర ప్రాచ్యాన్ని విస్మరించినంతగా ఉంటారు; చైనా జపాను సంస్కృతి జోలికి పోరు.

ఆనంద కుమారస్వామి ఆ విధంగా కాక దూర ప్రాచ్య సంస్కృతిని చాలా శ్రద్ధతో అధ్యయనం చేశాడు; వీలు కలిగినపుడల్లా చైనా దార్శనిక విషయాలను గురించీ, జపాన్ వాటిని గురించీ, చైనావారి తావోతత్వాన్ని, జపాన్‌వారి 'జన్' బౌద్ధాన్ని గురించీ, వారి శిల్పాలను, చిత్రాలను గురించీ ఏదో కొంత వ్రాయటంలో ఆయనకు ప్రత్యేకానందం.

ప్రపంచంలోని ఏ మారుమూలల దాగి ఉన్న కళా విశేషాలను కూడ ఆయన నిర్లక్ష్యం చేయలేదు, ఆయనది విశ్వదృష్టి. విశ్వసృష్టి చిత్ర్యాన్ని దేన్నీ తిలకించకుండా ఉండలేదు విశ్వ దృష్టి ఆ విధంగా తిలకిస్తాడు కనుకనే ఆయన విశ్వద్రష్ట

భారతీయ చిత్రకళ అనగానే మనదేశంలో కాని, విదేశాల్లో కాని అజంతా గుహల్లోని కుడ్య చిత్రాల విషయమే వస్తుంది.

అజంతా చిత్రాలు మహత్తరమైనవే. సందేహం లేదు; విషయ విశదీకరణలోకాని, సాంకేతిక నైపుణ్యంలో కాని అవి పరిపూర్ణతను పొందక పోయినా పరిపూర్ణతకు కొంత సమీపంలో ఉంటాయి.

అయితే భారతదేశంలో అవి మాత్రమే పరిణత చిత్రాలు కావు. అవి రేఖల్లోను, రంగుల్లోను మహా కావ్యాలు. గంభీరమైన, గంభీరమైన చిత్రాలు అవి. అవి మహాకావ్యాలు అయినప్పటికీ మానవుని రసచేతన మహాకావ్యాలతో మాత్రమే సంతృప్తి చెంది ఉండలేదు.

గాంభీర్యానికి తోడు లాలిత్యానికి కూడ ముగ్ధుడవుతాడు మనిషి. మహాకావ్యాలకు తోడు ఖండకావ్యాలు కూడ అవసరం.

అందుకనే భారతదేశంలోని అజంతా చిత్రాలకు తోడు, అంటే రంగూ రేఖల్లోని మహా కావ్యాలకు తోడు, రాజపుత్ర చిత్రకళ అయిన ఖండకావ్యాలు కూడ తమ లాలిత్యాన్ని ప్రకటిస్తూ ఆవిర్భవించాయి. ఇవి అజంతా చిత్రాలకంటే ఆయతనంలో చాలా చిన్నవిగా ఉంటాయి. కనుకనే వీటిని లఘు చిత్రాలు (Miniature Paintings) అన్నారు. అజంతా చిత్రాలను ఒక చోటునుంచి మరోచోటుకు తీసుకపోవటం కుదరదు. కాని లఘు చిత్రాలను ఎటైనా తీసుకపోవచ్చు. దాదాపు ఇదే కాలంలో మొగల్ దర్బార్లలో కూడ లఘు చిత్రాల నిర్మాణం జరగజొచ్చింది.

భారతీయ లఘుచిత్రాలు, ప్రత్యేకించి రాజపుత్ర లఘుచిత్రాలన్నీ కుమారస్వామికి ముందు ఏ వర్గీకరణలు లేకుండా ఒకటిగానే ఉండేయి.

అటువంటి వాటిని ఆయన శ్రద్ధతో పరిశీలించి వర్గీకరణలు చేశాడు. వీటిని ప్రధానంగా రెండు స్థూల విభాగాలుగా 'రాజస్థాన్' అనీ, 'పహాడీ' అనీ విభజించాడు.

రాజస్థానీ అంటే రాజపుత్రస్థాన్ మైదానపు రాజ్యాల్లోనివి. పహాడీ అంటే హిమాలయ పాదప్రదేశాల్లోని పార్వత్య రాజ్యాల్లోనివి.

రాజస్థానీ చిత్రాలను తిరిగి జయపుర చిత్రాలనీ, బుందేలీ చిత్రాలనీ వర్గీకరణ చేయటం జరిగింది. పహాడీ అనే వర్గాన్ని కాంగ్రా చిత్రాలనీ, బశోలీ చిత్రాలనీ, చంబా చిత్రాలనీ ఉపవర్గాలుగా ఏర్పరచటం జరిగింది.

ఈ ఉపవర్గాల్లో ఇంకా కొన్ని పేర్లతో చిత్ర విభాగాలు జరిగాయి. ఈ బరువైన పనినంతా ఆనందకుమారస్వామి దీక్షతో నిర్వహించి భారతీయ చిత్రకళా రంగంలో నూతనాధ్యాయాన్ని ప్రవేశపెట్టాడు.

# శ్రీ శ్రీతో మధురవాణి

(వ్యూహోజనితం:)

పురాణం
సుబ్రమణ్యశర్మ

శ్రీశ్రీ మధురవాణి క్యారమ్ బోర్డ్ ఆడుతూ వుంటారు. శ్రీశ్రీ మధురవాణికి క్యారమ్స్ ఆట బోధిస్తూ వుంటాడు. మధురవాణి మైనస్ చేస్తుంది.

శ్రీశ్రీ : మధురవాణికి మైనస్సా? మరో మైనస్సు చెయ్యి. రెండు మైనస్సులూ ప్లస్సవుతాయి.

మధురవాణి : అదుగో రెడ్ మళ్ళీ మీదే. రెడ్ కి ఫాలో అప్/ఆన్ వుందా?

శ్రీశ్రీ : రెడ్ ఎప్పుడూ నాకే... రెడ్ కి ఫాలో ఎందుకు లేదు? వుండబట్టే అంతా మన్ని ఫాలో అవటం–

మధురవాణి : క్యారంబోర్డులో రెడ్ అరుణోదయంలోని ఎరుపూ రెండూ ఒకేలా కనిపిస్తాయా మీకు?

శ్రీశ్రీ : నాకంతా ఎర్ర బావుటా నిగనిగలూ హోమజ్వాలల భుగభుగల్ కదా - కొందరికి ఎరుపంటే భయం. భయం నీకూనా?

మధురవాణి : ఆట రాక – మీతో తూగలేక (నువ్వు). న్నట్లు క్రితం సారి మన మాటల్లో వరస తప్పి మీకు ఎక్కువ మైనస్సులే పడ్డాయి. క్షమించాలి. రెండు శ్రీలు ధరించి రెండు పెగ్స్ బిగించి వరలు శబ్దం విరించి అన్నారు కాని...

శ్రీశ్రీ : సందేహించకు... నువ్వడగదల్చుకున్నది అడిగేసెయ్. మై లైఫ్ ఈజెన్ ఓపెన్ బక్.

మధురవాణి : రెండు శ్రీలతో బాటు రెండు స్త్రీలు ధరించి అని కూడా వుంటే బావుంటుందేమో...

శ్రీశ్రీ : నీ చమత్కారానికి నా త్రీఛీర్స్. కవులకి అన్నీ ఎక్కువే – ఆయావ అలాంటిదీ అదొక జవాబులేని ప్రశ్న. నా ఆత్మ చరిత్రాత్మ కథ చదవ లేదా మధురవాణీ?

మధురవాణి : కమ్యూనిస్టులకి కూడా ఆత్మలుంటాయా మహానుభావా?

శ్రీశ్రీ : వేళాకోళానికైనా హద్దూ పద్దూ వుండాలి. ఈ ఆత్మానాత్మ విచారం ఎందుకొచ్చింది నీ కిపుడు?

మధురవాణి : (నవ్వి) నేను మిమ్మల్ని ఇంటర్వ్యూ చేస్తున్నానా, మీరే నన్ను ఇంటర్వ్యూ చేస్తున్నారా, తెలీటం లేదు గనుకా.

శ్రీశ్రీ : ఎవ్వరని యెంతురో నన్ను – శ్రీశ్రీ అలుపులేని అన్వేషి, వెనుదిరగని సాహసి, నిరంతర ప్రయాణీకుడు, ఏ మజిలీ దగ్గరైనా ఆగుతాడు కాని అక్కడే ఆగిపోడు.

మధురవాణి : అని మీకు చలసాని ప్రసాద్ యోగ్యతా పత్రం యివ్వాలా? సర్టిఫికెట్లకు అందనంత ఎత్తుకు ఎదిగిన మీకు నిజంగా మెప్పులూ మెహర్బానీలు కావాలా? నా కనిపిస్తుంది పాండురంగ మహాత్మ్యం రాసిన తెనాలి రామకృష్ణుడే యీ జన్మలో శ్రీశ్రీగా మళ్ళీ పుట్టాడేమోనని – కామ్రేడ్స్‌కి పునర్జన్మలుండవు కానీ –

శ్రీశ్రీ : మహర్షి చలంగారు కాబోలు – యీ జన్మలో ఫలానా ఫలానా కవులు క్రితం జన్మలో ఎవరై వుంటార్రని స్వారీస్ నడిగి జన్మాంతరాలలో కెళ్ళి కనుక్కోవడానికి ట్రయి చేశారు. నీ మాటలలాగున్నాయి. రుక్కాయి నీకు తెలుసా?

మధురవాణి : సిజర్ సిగరెట్లమీద పద్యాలు చెప్పిన శాస్త్రి గారేనా – ఎందుకు తెలీదు? నండూరి సుబ్బారావుగారు పూర్వజన్మలో క్షేత్రయ్య అనీ... విశ్వనాథ సత్యనారాయణగారు క్రితం జన్మలో భవభూతి అని, జరుకుశాస్త్రిగారు ఆయనేమో గత జన్మలో తిక్కన అని ఈశ్వరుడు చెప్పారటగదా!

శ్రీశ్రీ : మరి చలం గారెవరట?

మధురవాణి : ఆయన అంటే చలం గారి గత జన్మలన్నీ స్త్రీ జన్మలేనట వరసగా. మిమ్మల్ని కూడా అరుణాచలం రమ్మని బ్రతిమాలార్ట చలం. నిజమా?

శ్రీశ్రీ : అవును. నాకు జబ్బు వచ్చినప్పుడు రమ్మన్నారు. అప్పుడు నాకెలా తెలుస్తుంది?

మధురవాణి : మీ మహాప్రస్థానానికి చలం పీఠిక –

శ్రీశ్రీ : నాకేం తెలీదు. జరుక్కే రాయించాడు.

మధురవాణి : అది కాదు. అందులో ప్రపంచం బాధ అంతా శ్రీశ్రీ బాధ అన్నారు చలం. (నవ్వు)

శ్రీశ్రీ : ఏమిటి నీ అభ్యంతరం?

మధురవాణి : అహ్హా – అందరి బాధ మీ బాధెందుకయింది. అందులో కొందరి బాధ మీ బాధ.

శ్రీశ్రీ : ప్రపంచం బాధంతా నా బాధని నేనన్నానా? అది అన్నది చలంగారు. నన్ను మీరంతా యిలా నిలదీస్తే ఎట్లా? నేను అనని వాటికి –

మధురవాణి : అది నా మాట కాదు. అన్నది ఒకానొక నారాయణరావు

శ్రీశ్రీ : అమ్మ దొంగా – అతను నీకెలా తెలుసు?

మధురవాణి : అది నా వృత్తిధర్మం. హెడ్ కానిస్టేబులు, సిద్ధాంతి, కొండుభొట్లు రామప్పంతులు ఎట్లా తెలిసారో వీళ్ళంతా అట్లానే తెలిశారు. అన్నట్లు ఆరుద్ర ఫాదరో ఎవరో మిమ్మల్ని కిడ్నాప్ చేశార్ట మీ పెళ్ళికి ముందు (నవ్వు)

శ్రీశ్రీ : నువ్వే రాయ కూడదా. నా చరిత్రాత్మ చరిత్రాత్మక జీవిత చరిత్ర – నన్నిలా ఏడిపించకపోతే,

మధురవాణి : ఎవరు వద్దన్నా కె.వి. రమణారెడ్డి రాయక మానడు. మరోళ్ళూ మరోళ్ళూ మీ బయాగ్రఫీ ముట్టుకుంటే పాపం విరసం వాళ్ళు ఊరోసుకోరూ.

శ్రీశ్రీ : నీకు అతనంటే పడదా? విరసం ప్రథమ సెక్రట్రీ.

మధురవాణి : మీది విరసం చిరునామా కదా!

శ్రీశ్రీ : నా మరణాంతర జీవితం గురించి చచ్చి స్వర్గాన - కాదు కాదు - నరకాన వున్న వాడ్ని నాకేం తెలుస్తుంది?

మధురవాణి : మీకు ఆరుద్రకీ గొడవలెందుకు వచ్చాయి?

శ్రీశ్రీ : నన్నడుగుతావేం. ఆరుద్రనే అడుగు నీకంతగా కావలిస్తే –

మధురవాణి : చుట్టాల్లో మీకు సహజంగా పరపతి తక్కువ. అసలు ఆలోచిస్తే మీ బాధే ప్రపంచపు బాధ అయింది (నవ్వు)

శ్రీశ్రీ : నవ్వు... నవ్వూ... నీ చేత చివాట్లు తినడం కూడా నాకో ఎడ్యుకేషన్ –

మధురవాణి : ఎంత మాట! అడుగు జాడ గురజాడది, నాది భావికి బాట అన్నది మీరే కదా– మీ జీవిత చరిత్ర రాసేవారికి మీరిచ్చే సలహా ఏమిటి?

శ్రీశ్రీ : జీవిత చరిత్ర రాయొద్దని –

మధురవాణి : ఏం?

శ్రీశ్రీ : జీవిత చరిత్రలంటే అబద్ధాలూ అతిశయోక్తులే కదా!

మధురవాణి : అలాగంటే మరి మీ కవిత్వాల మాటేమిటి?

శ్రీశ్రీ : నా జీవితం సాహిత్యం రెండూ ఒకటే – మహాప్రస్థానానికి ముందూ, మహాప్రస్థానం తరువాత?

మధురవాణి : భజగోవింద శ్లోకాలు మిమ్మల్ని చాలా ఉత్సాహపరిచాయని విన్నాను. నిజమా?

శ్రీశ్రీ : తెలుగు వ్యవహారికం అన్ని రకాల ఛందస్సులనూ – భజగోవిందం నుంచి భుజంగ ప్రయాతాల నుంచి లిమరిక్కుల దాకా లొంగ దీసుకుని స్వారీ చేయగలదని నిరూపించానా లేదా? అదే నా గురజాడ అడుగుజాడ – నడకలో అందాలంటే నీవీ నావే.

మధురవాణి : మీది నడకా? మీరు విమాన వేగంతో ప్రయాణిస్తూంటే వాళ్ళు మిమ్మల్ని వెనకనుంచి పల్లకీలో వెంబడిస్తున్నారు. అవునా?

శ్రీశ్రీ : వాళ్ళు అంటే –

మధురవాణి : మీకు గిట్టనివాళ్ళు

శ్రీశ్రీ : విలయాన్ని ప్రళయాన్ని తుఫాను భీభత్సాన్ని ప్రాచీన అలంకార శాస్త్రాలతో తూచి యిది సాహిత్యం కాదంటారు, యిది సంప్రదాయం కాదంటారు. వాళ్లు కవిత్వాన్ని - అందులో నా కొత్త కవిత్వాన్ని - ఫాలో కాలేని –

మధురవాణి : తెలిసింద్తెలిసింది.

శ్రీశ్రీ : ఏమిటి?

మధురవాణి : ఆ కడప రారాగారంటారు, ఆయన వీళ్ళని ఓ ఉతుకు ఉతికేడట కదా!

శ్రీశ్రీ : ఔరా ఏమి నీ నిశిత పరిశీలన – అన్నట్లు రారాతో నీకెట్లు పరిచయంబు మధురవాణీ?

మధురవాణి : కడపలో వెనక నా నృత్యం పెట్టించారు కాంగ్రెసు వారు.

శ్రీశ్రీ : ఈ బాధలేవో పడలేకే చలం శ్రీశ్రీ కవిత్వాన్ని తూచేందుకు తూనిక రాళ్ళు నావద్ద లేవన్నాడు. అది గ్రహించలేక అలాంటి రాళ్ళు నా వద్ద చాలా వున్నాయన్నాడు మీ.రా రా. యూనివర్సిల్ పండితుడు –

మధురవాణి : ఆ మిరియాల కషాయాన్నంతా ఎలా మింగారు ప్రభువా?

శ్రీశ్రీ : మ్రింగు మనె సర్వమంగళ మంగళసూత్రమ్ము నెంత మది నమ్మినదో –

మధురవాణి : ఆ ఛాందసులకు భావ కవిత్వమ్ మ్రింగుడు పడలేదు. కృష్ణశాస్త్రి అర్థంకాని వాళ్ళకు శ్రీశ్రీ ఎలా అర్థం అవుతాడు?

శ్రీశ్రీ : పాతది పోయి కొత్తది వచ్చినపుడల్లా వీళ్ళు సంప్రదాయమో, సంప్రదాయమో అని గోలెత్తుతూ వుంటారు. రావి శాస్త్రి సారాకథలు రాసినపుడు నెగటివ్ రియాక్షన్ మొదట సంప్రదాయ వాదులనుంచే కదా వచ్చి రచయితను నిరుత్సాహపరిచింది. నాలాంటి వాడు వెన్ను తట్టి ఏకకాలమందు నవ్వు కన్నీళ్ళు తెప్పించే టానికే సారా కథలు, అని గుర్తించి ప్రోత్సహించక పోతే రావిశాస్త్రి ఏమయ్యే వాడు?

మధురవాణి : అది సర్లెండి కాని – మీరు 'రాజు – మహిషి' ని గురించి కాబోలు అది పూరీ – జగన్నాథస్వామి విగ్రహంలో అసంపూర్ణంగా వున్నప్పటికీ పూజలందుకుంటుంది అన్నారు – అలా ఎందుకన్నారో తెలుసుకోవచ్చా?

శ్రీశ్రీ : వెర్రిదానా జగన్నాథస్వామి నా చేత అలా పలికించాడు అని ఎందుకనుకోవు?

మధురవాణి : అదల్లావుంచితే, మీరిద్దరూ చలంతో కలిపి బెటర్ దాన్ గురజాడ అంటారు – దానికి మీరేమంటారు?

శ్రీశ్రీ : గోదావరి నాసికాత్రయంబకం వద్ద కంటే చూసిన వారికి రాజమండ్రి వద్ద దాని విశ్వరూపం కనిపిస్తుంది. గురజాడకీ మాకూ అదీ తేడా – అది ఎల్లాంటిదంటే నువ్వు రామప్పంతులికి గుండుమీద రాసి ముద్దు పెట్టుకున్న సీనుకీ నువ్వు సౌజన్యారావు పంతుల్ని ఓ చిన్న ముద్దు కరువో' అని అడిగిన సీనుకీ వున్న అంతరం లాంటిది. ఇక్కడ రామప్పంతులూ సౌజన్యారావు ప్రధానం కాదు, ముద్దూ మధురవాణి మాకు ప్రధానం.

మధురవాణి : ఎంత చక్కగా చెప్పారండీ! రత్తాలు–రాంబాబులో రావిశాస్త్రి ప్రొలిటేరియన్ మధురవాణిని సృష్టించారు. ఆవిడ 'ముత్యాలు' అనుకుంటా – ఐ లైక్ హర్.

శ్రీశ్రీ : రావిశాస్త్రి రాతలన్నీ నువ్వు చదివావా? ఎప్పుడు? ఎక్కడ? ఎలా?

మధురవాణి : అన్నీ చదవాలా ఏమిటి? నాక్లయింట్సంతా నేను వృత్తి మానేశాక వారి దగ్గర చేరారు. పైగా నాకు వారి 'నిజం' నాటకంలో శ్యామల వేషం వేద్దామని ఎంతో సరదాగా వుండేది. దట్సాల్!

శ్రీశ్రీ : అప్పారావుగారు కోకో వైన్ లాటిది తీసుకునే వార్ట– పూరిడి పిట్ట మాంసం కూడా వారికి ఎంతో యిష్టంట – యివన్నీ వారి డైరీల్లో వుంది. నీవు ఎప్పుడయినా కించిత్తు 'వైన్' సేవించావా?

మధురవాణి : అటువంటివి మీరు అడక్కూడదు, నేను చెప్ప కూడదు. అన్నట్లు మీరు నజ్రుల్ ఇస్లాం బిద్రోహ కవిత విని మరో ప్రపంచం – జగన్నాథ రథచక్రాల్ రాశారంటారు– అవునా?

శ్రీశ్రీ : ఒక పద్యం రూపుదిద్దుకోవడానికి వెనుక నేపథ్యంలో ఎన్నో ఆకార వికారాలుంటాయి. అవన్నీ చెప్పడం కష్టం. మాట వరసకి – నేనో మాటు విశాఖపట్నంలో లైట్ హవుస్ ఎక్కి సముద్రం చూశాను. అప్పుడు అక్కడ్నుంచి సముద్రం కెరటాలు నాకెలా కనిపించాయంటే ఉరకండీ ఉరకండీ ముందుకు అని అంటూ రాసేందుకు నన్ను ప్రేరేపించాయి. దానికే మంటావు?

మధురవాణి : అద్భుతం అంటాను. యింకేమంటాను? నా కంటె రావిశాస్త్రి గారి ముత్యాలుకి పెడదామనుకుంటున్నాను. మీరేమంటారు?

శ్రీశ్రీ : నీ కంటె మాహత్మ్యం వల్లనేనా రావిశాస్త్రి, రాజు–మహిషి పూర్తి చేస్తాడేమో పెట్టి చూడు.

మధురవాణి : మీ సర్రియలిస్ట్ కవిత్వంట, అదేదో కాస్త వినాలనుంది.

శ్రీశ్రీ : దానికేవిటి? మింగితిమింగిలంగిల తమిస్ర గుహాంతర మీన మేషపారంగతులైన బొంగరములార ఎరింగిన దెల్పుడీ పరిష్వంగము పాడు టెందుకు? విపంచికి కంచికి దూరమెంత? వడ్రంగులు రంగులా? గులక రాళ్ళగు మా గుడిలోని లింగముల్!

మధురవాణి : భేష్ భేష్ (నవ్వి) – యీ ఆడుచున్న మాటలకి అర్థం ఏవిషండీ?

శ్రీశ్రీ : నీ గిరీశం గార్నడుగు–

మధురవాణి : నీ గిరీశం అంటున్నారు. ఏవిటి కథ?

శ్రీశ్రీ : గిరీశం మీద ఈగ వాలనివ్వవు కదా!

మధురవాణి : మీరేమో అన్నీ చక్కగా చదువుకుని కుర్ర వెధవల్ని ఛందో బందోబస్తుల్ని చట్ ఫట్‌మని తెంచమన్నారేవిటి?

శ్రీశ్రీ : అంటే ఏం ప్రమాదం?

మధురవాణి : ప్రమాదమా ప్రమాదం నరా – ఆ వెధవలిప్పుడు భాషానియమాల్ని కూడా లెక్క చేయకుండా వచన కవిత్వాలంటూ వెర్రి మొర్రి రాతలు రాస్తున్నారు. అందుకే అజంతా శ్రీశ్రీ తరువాత అంతా శూన్యం అన్నది.

శ్రీశ్రీ : వెధవలంటున్నావ్ నా తర్వాతనా నన్ను కూడా కలుపుకునా?

మధురవాణి : (నవ్వి), అది లాటిన్ టెర్మ్ – వెధవలంటే కోర్టుస్–సీకోర్ట్స్!

శ్రీశ్రీ : చివరకి నన్ను కూడా గిరీశాన్ని చేసి ఆటలాడిస్తున్నావా?

మధురవాణి : నాచ్చి కొశ్చెన్, సోషల్ రిఫార్మ్ రెంటినీ భ్రష్టు పట్టించిన గిరీశం గారితో నా మహాకవికి పోలిక – అపరాధం! అపరాధం!

శ్రీశ్రీ : నన్ను మహాకవి అని మొత్తానికి అంగీకరించావన్న మాట! కృతార్థుడ్ని.

మధురవాణి : మీ తరవాత మీ అంతగాకపోయినా చెప్పుకో తగ్గ ఫాలోయింగ్ లేకపోవడానికి మీరా కమ్యూనిజమా కారణం?

శ్రీశ్రీ : నన్నూ.నా కవిత్వాన్ని మెచ్చుకుంటూ కమ్యూనిజాన్ని తిట్టే వాళ్లలో నువ్వూ చేరి పోతున్నావా మధురవాణీ?

మధురవాణి : కన్యాశుల్కంలోని ఏ పాత్రా తదనంతరం కమ్యూనిస్టుగా మారడానికి వీల్లేదు. జాగ్రత్తగా చదివి చూడండి.

శ్రీశ్రీ : వాటీజ్ దిస్?

మధురవాణి : మీ కమ్యూనిస్టులకి సమాజం అంతా అక్కర్లేదు. అందులోని కొంత భాగంతోనే వారికి ప్రమేయం? లోకాస్సమస్తా సుఖినోభవంతు వారి ధ్యేయం కాదు. అందుకే ప్రజల్లో కొందరికే మీరు మహాకవి. మీరు రాణించింది మీ స్వర్థవల్ల – గురజాడ యుగకర్త కాదు. యీ యుగం నాది అని తగూ దేనికి మీకు?

శ్రీశ్రీ : ఆ మైకంలో అలా అనాల్సొచ్చింది.

మధురవాణి : సినిమా మీ అశాశ్వత, శాశ్వత చిరునామా కాదా!

శ్రీశ్రీ : వేళాకోళానికైనా తగదు నీవా మాట అనడం. అయితే కృష్ణశాస్త్రి కూడా సినిమా కవేనా?

మధురవాణి : మిమ్మల్ని బతికించిన దాని మీద మీకు గౌరవం లేదు. కమ్యూనిస్టులు కదా. నమ్మరు దేన్నీ – కవిత్వాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళింది సినిమా అని ఒప్పుకుంటారా? శ్రీశ్రీ శ్రీరామాంజనేయ యుద్ధం ఫేమ్ అని ఎవడో సినిమావాడు పోస్టరు మీద రాసినందుకు చేరా గారు గింజుకోలేదా? అంతే

శ్రీశ్రీ : చేరా కూడా నీకు తెలుసా? మహాపాపం. వృత్తి మానేశాక నీలో సరసం కూడా మృగ్యమయినట్లుందే? భగవద్గీత చదివి యిలా తయారయావన్న మాట.

మధురవాణి : (నవ్వి), అదంతా సౌజన్యారావు పంతులు దయ. అవును మీరు తెలుగు కవిత్వానికి ఏకలవ్యుడి బొటనవ్రేలులాటి వారట కదా?

శ్రీశ్రీ : శ్రామికోద్యమం నేనూ సహచరులం. అందుకే ఆ మాట అంటారు నన్ను.

మధురవాణి : మీ కవిత్వం ప్రభావమయింది మధ్య తరగతిలో – మీ ప్రేమ మొగ్గు అటు వైపు. శ్రామికుల్లో మీ కవిత్వం ఎంతమంది జుర్రుకున్నారు?

శ్రీశ్రీ : జుర్రుకోవడానికి పాయసమా? పెరుగా? కనీసం విస్కీ అన్నా అయితే –

మధురవాణి : మీ శ్రామికులు నాలిక తడుపుకునే వారేమో. మీరంతా దొంగలు. మీకు మిమ్మల్ని అసలే గుర్తించని శ్రామికవర్గం మీద మోజు. మీ కవిత్వాన్ని గుర్తించిన చైతన్యం మధ్య తరగతిలో వుంటే అదంటే మీకు పడదు; చిన్నచూపు. ఈ ట్రాజిడీ మీరు కల్పించుకున్నదే –

శ్రీశ్రీ : అధోజగత్సహోదరులు మేల్కొనాలని అలా అరిచీ కేకలేశాను. అది తప్పా?

మధురవాణి : వరకట్నం, వేశ్యా సమస్య, యింకా చాలా సంఘ సంస్కరణల్ని పుస్తకాల్లో పరిష్కరించేసినా జీవితంలో అవి ఎదురు ప్రశ్నల్లా అలా వుండి పోయాయి చిత్రంగా. కవులు ముందుండడవంటే యిదే యిబ్బంది కాబోలు.

శ్రీశ్రీ : కవులు ముందుండ గూడదా?

మధురవాణి : ఏం ముందుండడమో – మీరు విరసం పెట్టి పోలీసువాళ్ల పని సుళువు చెయ్యలేదా?

శ్రీశ్రీ : పోలీసుల పని సుళువు చెయ్యడమేమిటి?

మధురవాణి : విప్లవోద్యమం రహస్య స్వభావాన్ని మీ కవిత్వాలు రాతలు ఉపన్యాసాల్లో బట్ట బయలు చెయ్యలేదా? మీరు కంపెనీ పెట్టి పోలీసుల పని మేడీజీ చేశారు కుర్రాళ్ళని అప్పగించి.

శ్రీశ్రీ : నక్సలైట్ అన్న మాట డిష్నరీల కెక్కిన పదం. ఈ భూస్వామ్య పెట్టుబడిదారీ ధనిక స్వామ్యం పోవాలంటే ఎన్ని శ్రీకాకుళాలు రావాలో? ఎన్ని నక్సల్‌బరీలు రావాలో? నీకేం తెలుసు.

మధురవాణి : చదువులు పాడు చేశారు. బంగారం లాంటి కుర్రాళ్ళని పోలీసుల కప్పజెప్పి చంపించేశారు. కవులేం యుద్ధాలు చేస్తారు? మీ కవిత్వాలవల్ల ఏం జరుగుతుంది? విప్లవం అంటే ఆడపిల్లల బడిలో అటెండెన్స్ రిజిష్టరు తస్కరించడమనుకున్నారా?

శ్రీశ్రీ : అది చిన్నప్పటి మాట. సరదాకొసని కొరడాకొసని సరదా కొసని కొరడా. నీ ఆలోచన అయస్కాంతం. ఓ పద్యం విసురుతా విను.

''వచ్చెదు వాడు పల్గుణుడు వార్ధి తరంగ మృదంగ ఘోషలో''
వచ్చెదు మచ్చు మందు పలవించెదు కించి దుషస్తుషారముల్
పచ్చిక మచ్చికైనది ప్రపంచపు నెత్తురు మంట పాటలన్
మెచ్చనివాడ నీ మెడల మీద నీవే ఉదయాద్రి రౌద్రముల్''

మధురవాణి : మీ కవితల నిండా పురుషాహంకారమే. మీరే అసలు సిసలైన మగ కవులు. ఫ్యాక్టరీలు లేకపోతే కవిత్వం రాయలేను అన్నారుగా?

శ్రీశ్రీ : అంటే మిగతావారు కారనా?

మధురవాణి : ప్రేయసి మెలకన్ను మీద పద్యాలు చెప్పే వారితో మీకు పోలికా?

శ్రీశ్రీ : ప్రేయసి కోకన్నుంది, అది మెల్లో గిల్లో ప్రబంధ సుందరికంటే నయమే కదా!

మధురవాణి : కాని, నినాదశక్తిని నాదశక్తిగా కూర్చగల కవిత్వ మహత్వ పటుత్వ సంపదల్ మీవి. భువన భవనపు బావుటా ఎగరేసింది మీరు, జండా లాంటి వారు. జండా యుద్ధం చెయ్యదు.

శ్రీశ్రీ : సరసుల్ని కనిపెట్టడంలోనే నీకు నేర్పు వుందనుకుంటే కవుల్ని కూడా కరక్టుకా పోల్చగలవే.

మధురవాణి : అవునూ – మానవుడే నా సంగీతం, మానవుడే నా సందేశం అన్న మిమ్మల్ని దేవుని వితంతువు అని అనడం ఏం బావుంది?

శ్రీశ్రీ : భర్త లేడు అన్నాక లేనట్టే కదా. అప్పుడు భార్య భర్తలేనిది వితంతువు అయినట్లే సదసత్సంశయాన్ని వీడి, దేవుడు లేడు అని తెలుసుకున్నాక శ్రీశ్రీ దేవుని వితంతువయ్యాడని వేళాకోళం.

మధురవాణి : అంటే కామ్రేడ్స్‌తో పాటు నాస్తికులు హేతువాదులు అంతా దేవుని వితంతువులైతే – మరి ఆ బాపతు స్త్రీలు ఏమవుతారు?

శ్రీశ్రీ : భక్త మీరా చెప్పినట్లు ఆ జగద్రాక్షకుడొక్కరే పురుషుడు; మిగతా వారంతా స్త్రీలే అన్నట్లు చెప్పుకోవాలి, ఎమర్జెన్సీలో ఇందిరాగాంధీ లాగా.

మధురవాణి : మీరు ఆ ఉగ్రశ్రైవులతో ఎలా వున్నారా అని ఆశ్చర్యం.

శ్రీశ్రీ : ఉగ్రశ్రైవులేమిటి?

మధురవాణి : మీరన్న మాటలే మీకు గుర్తుండవు. మీకు సాహిత్య అకాడమీ ఢిల్లీ అయిదు వేల రూపాయల బహుమతి యిచ్చినపుడు మీరేమన్నారు?

శ్రీశ్రీ : ఓహో అదా – తిడుతూ ప్రకటన యివ్వమనీ, చెక్కు తిరగ్గొట్టమనీ ప్రసాద్, రమణారెడ్డి నా వెంట తగిలారు. డబ్బూ నోరూ రెండూ పారేసుకోవడం తప్ప దీనికింకో ఫలితం వుండదు.

మధురవాణి : యింకా మీరేమన్నారో ఓసారి గుర్తుకు తెచ్చుకోండి.

శ్రీశ్రీ : సెన్సారు నిబంధనల్ని సరిగా అమలుచేస్తే ఒక్క పిక్చరు తీయడం కూడా ఎలా అసాధ్యమో – విరసం నిబంధనలూ అలాటివే నన్నా. వాటి ననుసరిస్తూ అడవుల్లో బతకాలే తప్ప, నేటి పెట్టుబడిదారీ సమాజంలో బతకలేం అన్నా.

మధురవాణి : అలా కాదు, పాపిష్టి సొమ్ము. అందుకే మాఆవిడ బతక లేదన్నారు. ఈ సంగతి తెలుసా? గిరీశం గారు ప్రత్యేక తెలంగాణా కావాలనీ వారి శిష్యుడు వెంకటేశం సమైక్య ఆంధ్రం వుండాలనీ విడిపోయి దెబ్బలాడుకున్నారట.

శ్రీశ్రీ : అప్పుడు నువ్వే మన్నావుట?

మధురవాణి : నేను మీ పక్షమే – లాంగ్ లివ్ తెలుగు ప్రజల యూనిటీ అన్నాను. ఈ పాయింటు మీద మీరు విరసంతో విభేదించడం శ్రీశ్రీ యిమేజ్‌ని పెంచింది.

Unity of all andhras is an article of faith with me. అయితే వాళ్ళు కాళ్ళు, వేళ్ళు బతిమాలి నా రాజీనామా ఉపసంహరించుకునేట్లు చేశారు.

మధురవాణి : ఎందుకలా చేశారు?

శ్రీశ్రీ : నాపేర్లోనే రెండు యస్‌లున్నాయి. దేనికైనా 'నో' అనడం నావల్ల కాదు వాణీ.

మధురవాణి : మిమ్మల్ని ఎవరు డిస్కవర్ చేశారు మొదట?

శ్రీశ్రీ : పురిపండా అప్పలస్వామిగారు. తరవాత ఆయన్ను నేను రీడిస్కవర్ చేయాల్సి వచ్చింది సౌదామిని అండ్ అదర్ పోయెమ్స్ యింగ్లీషు చేసి.

మధురవాణి : అన్నట్లు నారాయణబాబుకీ మీకూ ఏవిటి గొడవ?

శ్రీశ్రీ : వాడూ శ్రీరంగం వాడు కావడమే. అది వాడి బ్యాడ్ లక్

మధురవాణి : ఆ సంపెంగ తోట తగువేమిటి?

శ్రీశ్రీ : అది నటాలి వాళ్ళడిగితే నారాయణబాబు ముందు చేశాడు. అది రామకృష్ణా రావు గారికి నచ్చలేదు. వరద చేత నా చేత మళ్ళీ అంతా రాయించాడు. అబ్బూరి వారన్నట్లు కీర్తిగాని అపకీర్తికాని స్వతంత్ర రచనల ననుసరించి వుంటుందికాని అనువాద రచనలు కాదు గదా!

మధురవాణి : మొత్తానికి విజయనగరం రామప్పంతు లనిపించుకున్నాడు నారాయణ బాబు. ఊరుకున్నాడా. అంటుకుంటే ఆ పరమేశ్వరుడు కూడా ఆర్పలేడు. యుద్ధంలో కోర్టుల్లో వావి వరసలు లెక్కకు రావన్నాడు

శ్రీశ్రీ : కీపిట్ ఎసైడ్ . నేను పుట్టీ పెరిగిందీ విశాఖపట్నంలో. అందుకే శ్రీశ్రీ కేరాఫ్.... విశాఖపట్నం నా ఒకప్పటి చిరునామా.

మధురవాణి : మిమ్ముల్ని కొత్త దారులంట పరిగెత్తించిన శక్తి ఏమిటి?

శ్రీశ్రీ : మొదటిది నే ననుభవించిన దుర్భరమైన దారిద్ర్యం. రెండోది విశాఖపట్నం వాతావరణం. మూడోది ముఖ్యమైనది నాకు వచ్చిన టైఫాయిడ్ జ్వరం. ఈ అవస్థల్లోంచి నన్ను నేను వెతుకున్నాను. నాకు పట్టు దొరికింది.

మధురవాణి : మీ తరువాత వాళ్ళకి యీ మూడూ లేక పోవడమే వాళ్ళ రాతలు వెలవిలపోవడానికి కారణం. అవునా?

శ్రీశ్రీ : కొంతమందికి ఉత్సాహం ఉన్నంతగా నైపుణ్యం వుండదు. కొత్త శక్తులు కొత్త రూపంలో సాక్షాత్కరించాలి. ఒకప్పుడు కఱ్ఱ దొరికితే కుక్క దొరకదు. కుక్క దొరికితే కఱ్ఱ దొరకదు అన్నట్లు వుంటుంది. ఇది చిక్కే – ఏం చేస్తాం?

మధురవాణి : అన్నట్లు మీరాక కోసమే మా గురువుగారు గ్రాంథిక భాషారణ్యాన్ని కొట్టివేసి దారి సుగమం చేశారు. కాని, అది తెలుసుకోడానికి మీకు టైఫాయిడ్ రావలిసొచ్చింది. ఆశ్చర్యం–

శ్రీశ్రీ : నువ్వు మటుకు సుఖపడ్డావా? నీ దగ్గర కొచ్చేవాడు దేని కోసం వస్తాడు? దేని కోసం వచ్చాడో అది యివ్వడం వాడికి సుఖం నీకు నరకం కాదా?

మధురవాణి : చిత్రం, నా గురించి ఎందుకాలోచిస్తారు? సానిదానికి సుఖంతో పనేమిటి?

శ్రీశ్రీ : సుఖం పాల్లపాదు మీది గొంగళి పురుగు. కవిత్వం ఉగ్రతపశ్చర్య. నీలో కవీ సుఖపడతాడు.

మధురవాణి : నాలాగే అంటే –

శ్రీశ్రీ : ఆడవాళ్ళ గురించి 'దివా కాకరుద్భీతా రాత్రౌతరతి నర్మదా' అన్నారు. రాత్రి నెదుర్కొనే శక్తి ఆడవాళ్ళకి వుంటుంది కాని నువ్వు పగళ్ళనూ రాత్రుళ్ళనూ కూడా ఎదుర్కొగల జాణవి. అందుకోనా రెడ్ శాల్యూట్!

మధురవాణి : (నవ్వి) మీరు నన్ను చెడగొడుతున్నారు. మీరేం చేశారో తెలుసా?

శ్రీశ్రీ : చెప్పు ఏం చేశాను? భద్రత కోసం బాధ్యతల్ని మరిచా నంటావా?

మధురవాణి : అలా అనను. మా గురువు గారు దివిజ గంగను భువికి తెస్తే. మీరు తెలుగును పోరాటానికి అనువయిన భాషగా మార్చారు. మార్చి ప్రజల చేతిలో ఆయుధమై నిలిచారు.

శ్రీశ్రీ : 1915లో గురజాడ నిర్యాణంతో ఆగిన ఉద్యమాన్ని – 'అంటే నాది ప్రజా ఉద్యమం నేను దేని కోసం దీన్ని వదులుకోను.' అని మహాకవి చేసిన ప్రకటనను ఆయన తర్వాత చేపట్టి భూమార్గం పట్టించి భూకంపం పుట్టించాను. జీవన సౌఖ్యాన్ని కంటగించుకోకపోతే యివేమీ సాగేవి కావు.

మధురవాణి : నరకంలో టీవీ వుందా? మీకు పేపర్లన్నీ అందుతూ వుంటాయా?

శ్రీశ్రీ : ఏం అలా అడిగావు? నరకం అంటే వేళాకోళంగా వుందా?

మధురవాణి : ఈ మధ్యన గిరీశంగారు అయ్యో శ్రీశ్రీ–పాపం శ్రీశ్రీ అంటూ మీ కోసం కంగారుగా తిరుగుతున్నారు.

శ్రీశ్రీ : నాతో పనేమిటి?

మధురవాణి : మీకు యినుప తెరలు కూలిపోవడం, సామ్యవాదానికి నూరేళ్ళు నిండాయని తెలియదా?

శ్రీశ్రీ : అబద్ధం! ఇదేదో అమెరికా సామ్రాజ్యవాదుల కుట్రో, సిబిఐ కల్పనో అయివుంటుంది.

మధురవాణి : గోర్బచెవ్ పేరు విన్నారా? పెరిస్త్రోయికా, గ్లాస్‌నోస్త్ తెలుసా?

శ్రీశ్రీ : నాకేదో షాక్ ట్రీట్‌మెంటు యివ్వాలని నువ్వు ట్రైయి చేస్తున్నావ్. ఇదివరకు ఒకటి రెండు సార్లు...

మధురవాణి : అందుకే మీరంటే జాలి నాకు. ఎలా చెప్పాలా అని చూస్తున్నా.

శ్రీశ్రీ : స్వయంగా అపాయాల్లో కెళ్లడం నా కలవాటే. చెప్పు భయం యిల్లె.

మధురవాణి : రెండో రకం పద్యం బాధ పెట్టినట్లు మిమ్మల్ని బాధపెడుతున్నానా? అదుగో గిరీశం గారు వస్తున్నారు.

(గిరీశం 'వెల్ మై డియర్ ఎంప్రెస్' అంటూ ప్రవేశం)

శ్రీశ్రీ : గిరీశాన్నెందుకు రప్పిస్తున్నావు నా ప్రాణం మీదికి. వద్దు.

మధురవాణి : సామ్యవాద స్వప్నం భగ్నమయిందనీ, ఇండియాకి బిగ్ బ్రదర్ మరి లేడనీ, చైనాలో ప్రజాస్వామ్యం కావాలన్న కుర్రాళ్ళని బీజింగ్‌లో అదేదో స్క్వేర్‌లో కాల్చి ఊచకోత కోశారనీ, అక్కడ ఆడవాళ్ళని అమ్ముకుంటున్నారనీ, మావో భార్య ఆత్మహత్య చేసుకుందనీ యివన్నీ గిరీశం గారు మీకు నమ్మకంగా చెప్తారనీ...

శ్రీశ్రీ : నాకెవరూ చెప్పనక్కర్లేదు. అప్రియ సత్యాలు నేను వినదల్చుకోలేదు

మధురవాణి : అయితే హిందూ పత్రిక తెస్తాను. చివరి పేజీలోని క్రాస్‌వర్డ్ పజిల్ పూర్తిచేసుకుంటూ కూర్చుందురు గాని

శ్రీశ్రీ : మా వాళ్ళెవరైనా వస్తే–

మధురవాణి : మీ వాళ్ళెవరూ రారు. వారంతా యింకా స్టాలిన్ యుగంలో వున్నారు. స్టాలిన్ శరణం గచ్ఛామి! మావో శరణం గచ్ఛామి!

శ్రీశ్రీ : కమ్యూనిజం గురించి చెడు వినను, చెడు చూడను, చెడు మాట్లాడను

మధురవాణి : డామిట్! కథ అడ్డంగా తిరిగింది అంటూంటే...

శ్రీశ్రీ : తిరిగినా సరే – ఫస్ట్ థింగ్స్ ఫస్ట్. వేరీజ్ మై డ్రింక్?

(వచ్చే సంచికలో – 'విశ్వనాథ వారితో మధురవాణి)

"Power, not reason, is the new currency of this court's decision making... cast aside to day are those condemned to face society ulitimate penalty. Tomorrow's victims may be minaorities or in digent"

Justice Thurgood Marshall
Supreme Court, U.S.A.
in his last dissent
June 27, 1991

# అద్వైతం: శంకరుడిదా, గౌడపాదుడిదా?

(గతసంచిక తరువాయి)

రావిపూడి వెంకటాద్రి

వస్తువులు వస్తువులు కాకుండా భావాలు ఎలా అవుతాయో, ఒకవేళ అవుతాయను కొన్నా అవి వేటిని గురించిన భావాలో, వస్తువులు లేకుండా, వస్తు సంబంధం లేకుండా వస్తువుల మధ్య సంబంధాలకు సంబంధించకుండా, వివిధ వస్తువులుగా భావాలను వూహించడం ఎలా సాధ్యమో మనకు అర్థం కాదు.

లేనిదాన్ని సృష్టించడం మాయకైనా సాధ్యం కాదని గొడ్రాలి బిడ్డను పోలికగా చూపిన గౌడపాదుడు లేని భావాలను మాయ ఎలా సృష్టించగల్గుతున్నదని సమర్థించ గలడో మనకు అర్థం కాదు.

ఒకచోట భావాలను వస్తువులుగా పేర్కొన్న గౌడపాదుడు మరొక చోట వస్తువులు వస్తువులు కావనీ, భావాలనీ అనడంలోని ఔచిత్య మేమిటో మనకు అర్థం కాదు.

మాయ ప్రభావంవల్ల ఆత్మ (బ్రహ్మం) భావాలను వూహిస్తున్నదంటే బ్రహ్మకంటే మాయ బలాధిక్యత కలదనే అభిప్రాయాన్ని అద్వైతు లంగీకరిస్తారో లేదో తెలియదు. మాయ ఒక సత్తా (entity) కాదు. 'అవిద్య' అని వ్యాఖ్యానించినా ఆ అవిద్య బ్రహ్మాన్ని ఎలా ఆక్రమించిందో లేక ఆశ్రయించిందో వారు చెపితే తప్ప, మనకు అర్థం కాదు, మాయచేస్తున్న గారడీలో బ్రహ్మం పడిపోవడమంటే ఏమిటో మనకు అర్థం కాదు.

త్రాడులో పామును చూచినప్పుడు పాము వుండకపోవచ్చు. కాని పాములో పామును చూచినప్పుడు పాము భ్రమ ఎలా అవుతుందో అర్థం కాదు. ప్రపంచంలో ప్రపంచాన్ని చూచే వారికి ప్రపంచం భ్రమకాదు. ప్రపంచం భ్రమే అయితే దాన్ని భ్రమిస్తున్న వారెవరో, దేన్ని ప్రపంచంగా భ్రమిస్తున్నారో, అది దేనికి ప్రతిభాసో, ఎందులో ప్రతిభాసిస్తున్నదో అర్థం కాదు. లేని బ్రహ్మం ఉన్న ప్రపంచం మీద బయలుదేరిన అపోహ ఎలాకాదో, జ్ఞానేంద్రియాలకూ, మనసుకూ అందేదాన్ని వదలి, అందనిదాన్ని వున్నదని ఎలా అనుకోవాలో అర్థం కాదు.

బైబిలులో సాతాను ఆదామును ప్రలోభపెట్టి, మోసగించి, దైవాజ్ఞను అతిక్రమించి ఆదాము ప్రపంచ జ్ఞానం పొందేటట్లు చేశాడని ఒక కథ వుంది. మాయ కూడా బ్రహ్మాన్ని ప్రలోభపెట్టి, మోసగించి, ప్రపంచ జ్ఞానాన్ని కల్గిస్తున్నదని అద్వైతుల భావమేమో, మనకు అర్థం కాదు. ప్రపంచ జ్ఞానానికి బైబిలులో కారకుడు యెహోవా కాక సాతాను అయితే, అద్వైతంలో ప్రపంచ జ్ఞానానికి కారకుడు బ్రహ్మంకాక మాయ అవుతుందని వారు అంగీకరించగలరేమో మనకు అర్థం కాదు. అయితే, ప్రపంచం వున్నదని బైబిలు ఒప్పుకుంటున్నది, అద్వైతం ఒప్పుకోవడంలేదు. ఉన్న ప్రపంచాన్ని

గురించిన జ్ఞానం వద్దని బైబిలు చెపుతుంటే, అదంతా ఆభాసేనని అద్వైతం అంటు న్నది. ఈ రెంటి మధ్య వ్యత్యాసం వారెలా చూపుతారో మనకు అర్థం కాదు.

ఇంద్రియాల ద్వారా మన అనుభూతిలోకి వస్తున్న ప్రపంచాన్ని ఎందుకు ఎలా మనం మిథ్య అనుకోవాలో అర్థం కాదు.

ఇంద్రియాలతో సంబంధంలేకుండా; ఇంద్రియజ్ఞానంతో సంబంధం లేకుండా 'అనింద్రియ' జ్ఞానం ఎలా సాధ్యమవుతుందో మనకు అర్థం కాదు.

మెదడు అత్యంత సంక్లిష్టమైన విధాన వ్యవస్థ. దాన్ని గురించి ఆధునిక విజ్ఞానం ఎంతో పరిశోధన చేసింది. కొంత తెలుసుకొంది. ఇంకా పరిశోధన చేయవలసిందీ, తెలుసుకోవలసిందీమరెంతోవున్నది. జ్ఞానేంద్రియాల నుంచి సందేశాలు అందకుండా అది జ్ఞానాన్ని అర్జించడమనే సమస్యే లేదు. సందేశాలను మోసుకువెళ్ళే నాడీ మండలంతో మెదడుకు సంబంధాలను త్రెంచడం ద్వారా మనసుకు వాటిని చేరనీయ కుండా ఆపవచ్చు. అప్పుడు ప్రపంచమే కాదు, బ్రహ్మంతో సహా సర్వమూ అంతర్ధాన మవుతాయి. ప్రపంచం వున్నా అది వున్నదన్న స్పృహ బండకు లేనట్లే, మనసు + జ్ఞానేంద్రియాలు లేనిదానికి దేనికయినా సర్వమూ మిథ్యే. అసలు మిథ్యేమిటి – ఏమీ వుండదు. వుండదన్న స్పృహే వుండదు.

మనుషుల్ని మనం హిప్నొటైజు చేయవచ్చు. చీకట్లోకాక వెలుతురులోనే త్రాడును పాముగా భ్రమింపచేయవచ్చు; పామునే పూలమాలగా భ్రమించి మెడలో వేసుకొనేట్టు చేయవచ్చు; చేదును తీపిగా, తీపిని చేదుగా, చలిని వేడిగా, వేడిని చలిగా అనుభూతి పొందేటట్లు చేయవచ్చు; ఈ ప్రక్రియల్లో యిలా ఎందుకు జరుగుతున్నదో ఈనాటి మనో విజ్ఞానశాస్త్రం వివరించగల్గుతోంది. బ్రహ్మన్ని ఆశ్రయించి వుంటుందని అద్వైతులంటున్న 'మాయను' ఎక్కడపడితే అక్కడ, ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈనాటి హిప్నొటిస్టు మిత్రులు సృష్టించగల్గుతున్నారు. ఇది ఎలా సాధ్యమవుతున్నదని అద్వైతులంటారో మనకు అర్థం కాదు.

ఆత్మ అనేది ఒకటి వున్నదని రుజువు చేయజాలని అద్వైతులు దానికి జనన మరణాలు లేవని యితరులకు పాఠాలు చెప్పబూనడంలోని రహస్యమేమిటో మనకు అర్థం కాదు.

శ్రోతల మనసుల్ని నిద్రమత్తుతో ముంచే వాగాడంబరంతో మార్మిక భావగానం ఎంతచేసినా, అది వారికి అర్థం అవుతుందనుకోవడంలో అర్థం లేదు. చెప్పే వాడికే అర్థంకాని అద్వైతం – వినేవాడికెలా అర్థమవుతుంది?

మా–యా అంటే అది కాదని అర్థమంటూ నయాలు నిగ్గదీస్తున్నారు. వున్న వస్తువులు లేనివిగా, లేని వస్తువులున్నవిగా, ఒక వస్తువు మరో వస్తువుగా, అనని మాటలు అన్నట్లుగా, అన్న మాటలు అననట్లుగా, సువాసన దుర్వాసనగా, దుర్వాసన

సువాసనగా, రుచి అరుచిగా, అరుచి రుచిగా, అలా విరుద్ధ అనుభూతులు పొందె మతిభ్రష్టుల్ని, పిచ్చివాళ్ళను మనం యెరుగుదుం. వారికి అవి అవికాని మాట నిజమే కాని, మనసు ఆరోగ్యవంతమై సక్రమంగా పనిచేసే వారి అనుభూతిలో అవి అవి అవుతాయా కావా? ఈ ప్రశ్న వేసుకొని సమాధానం చెప్పుకోవలసిన వారు అద్వైత మాయవాదులే. అలాంటి భ్రమలు, భ్రాంతులు అనుభూతిపొందే పిచ్చివాళ్ళకు ఆరోగ్యాన్ని కుదిర్చే మానసికవైద్యం (సైకోథెరపీ, సైకియాట్రీ) ఈ రోజుల్లో చాలా అభివృద్ధి చెందింది. అలాంటి అనేక రకాల మానసిక వ్యాధుల్ని ఈనాటి మనో విజ్ఞానం గుర్తించి వర్గీకరించింది. మాయావాదులకున్నది కృతక మానసిక వ్యాధి.

గౌడపాద కారికల్లో మాయ అనే దాని భావం 'అది అదికాదు' అనే విధంగా లేదు. మాయ అనే శక్తి ప్రత్యేకంగా వుండి ఆత్మను భ్రమపెడుతున్నదనే భావం గౌడపాద కారికల్లో నాల్గు ప్రకరణాల్లోను అనేక సందర్భాల్లో వ్యక్తమవుతుంది. అది అచల బ్రహ్మాన్ని ఎలా ప్రభావితం చేయగల్గుతున్నది? అనేది ముఖ్యమైన ప్రశ్న. అందుకే గౌడపాదుడు మాటిమాటికీ 'రెండు కాదు, రెండు కాదు, అన్నాడు తప్ప 'ఒకే ఒక్కటి' అనలేక పోయాడు.

ఇక అద్వైత ప్రకరణం బ్రహ్మసాధకుల్ని అల్పజ్ఞులుగా చిత్రించడంతో ప్రారంభమ వుతుంది. ఎందుకంటే అద్వైతుల దృష్టిలో బ్రహ్మం నిరవధికం, నిత్యం, అజాతం, అగ్రాహ్యం–కుండలోని ఆకాశం ఎలాంటిదో జీవిలోని ఆత్మ అలాంటిదేనని కుండ పగిలినపుడు ఘటాకాశం మహాకాశంలో లీనమైనట్లు దేహ.నాశనంతో జీవాత్మ పరమా త్మలో లీనమౌతుందనీ; ఒక ఘటాకాశంలోని మలినం మరో ఘటాకాశాన్ని మలినం చేయనవసరం లేనట్లే, ఒక జీవి సుఖదుఃఖాలు మరొక జీవిని బాధించవనీ అంటారు.

ఆత్మకు జనన మరణాలు, రాకపోకలు లేవనీ; వస్తువులన్నీ ఆత్మయొక్క భ్రమలనీ; జీవ బ్రహ్మలు వేర్వేరుకాదనీ; వేర్వేరని చెప్పిన ఉపనిషద్భాగాలను అలంకారికంగా అన్వయం చేసుకోవాలనీ అంటారు.

అద్వైతమే అంతిమసత్యమనీ; ఆత్మకు మార్పు లేదనీ; మార్పున్నదంతా మరణిం చేదేననీ, ఆత్మ అంటే ఏమిటో మనకు తెలియదు కాబట్టే, ''ఇదికాదు, ఇది కాదు'' అంటూ నేతి క్రమాన్ని అనుసరించవలసివస్తోందనీ అంటారు.

కాబట్టి, అనంతవస్తు ప్రపంచంలో ప్రతిదాన్నీ ఇది కాదు, ఇదికాదు అని తొలగద్రోసు కొని పోగల్గినప్పుడు ఆత్మకు చేరువవుతామన్నమాట.

పుడుతున్నట్లు భ్రమకల్పించేది మాయ అనీ; గొడ్రాలుకు బిడ్డలు పుట్టనట్లే, లేనిది మాయవల్ల కూడా పుట్టదనీ; (ఉన్న దానికి పుట్టే సమస్యే లేదు) అద్వయమైన మనస్సుకు జాగ్రదవస్థలో కూడా స్వప్నావస్థలో వలెనే ద్వయాభాసం కల్గుతుందనీ అంటారు.

చరాచరాలన్నీ మనసుకు గోచరమవుతున్నాయంటే, ఆ చరాచరాలన్నీ మనసేనని అర్థం చేసుకోవాలనీ (31); మనస్సు లేనప్పుడు ద్వైతం వుండదనీ; మనస్సు పని మానాలంటే, ఆత్మ జ్ఞానం పొందాలనీ; అప్పుడే దానికి జ్ఞాన ప్రవృత్తి నుంచి విముక్తి కల్గుతుందనీ; అసలైన జ్ఞానం బ్రహ్మజ్ఞానమేనని; అది లభించినవారు అమరులవుతారనీ అంటారు.

బ్రహ్మానికి నిద్రలేదు, కలలేదు, జన్మలేదు. బాహ్య ప్రపంచ స్పృహ ఆత్మైక్యానికి అవరోధం. సర్వాన్నీ విస్మరించినపుడు మనసే బ్రహ్మమవుతుంది. ఏదీ ఎన్నడూ పుట్టలేదనేదే అత్యున్నత సత్యం అంటారు చివరకు. ఇదీ అద్వైత ప్రకరణ సారాంశం.

ఇందులో ఆత్మ బ్రహ్మ – ఒక దాని కొకటి పర్యాయపదాలు. బ్రహ్మవాదం పలాయనవాదం కాన, మన ప్రశ్నలకు అది యిచ్చే సమాధానం పలాయనమే. అయినా మనకు ఆ వాదంపై వచ్చే ప్రశ్నలను యేకరువు పెట్టక తప్పదు.

లక్షణాలు లేనిదాన్ని గ్రహించడానికి వీలులేదు కాన, అలక్షణమైన బ్రహ్మం అగ్రాహ్య మనవచ్చు. ఐతే, అగ్రాహ్యమైన బ్రహ్మం వున్నదన్న విషయం మనకెలా గ్రాహ్యమవుతుంది?

అంతా ఆకాశమైనట్లు, అంతా బ్రహ్మమేననేది అద్వైతుల వాదం. అయితే ఇక ఆ బ్రహ్మాన్ని గురించి తెలుసుకొనేదెవరు? బ్రహ్మం తనను గురించి తానే తెలుసుకొంటుందా? అలా తెలుసుకొనే లక్షణం వున్న బ్రహ్మం అలక్షణమెలా అవుతుంది?

తనకూ, తనను తాను తెలుసుకోడానికి మధ్య అవధి వుండగా బ్రహ్మం నిరవధిక మెలా అవుతుంది?

నిత్యమైన బ్రహ్మం నిశ్చలమైనపుడు గ్రాహ్యాగ్రాహ్యాల ప్రశ్న ఎలా ఉదయిస్తుంది? చలనంవుంటే మార్పు వున్నట్లే కాన, మార్పు ఉన్న దానికి జనన మరణాలుంటాయి కాన, అది అజాతమెలా అవుతుంది?

వస్తువులున్నవన్న భ్రమకు లోనయ్యే ఆత్మ మార్పుకు లోను కాకపోవడమేమిటి? నిశ్చల బ్రహ్మకు భ్రమ ప్రమాదాలెలా కలుగుతాయి?

జీవుడు, బ్రహ్మ వేర్వేరని చెప్పిన ఉపనిషద్భాగాలు సత్యాన్ని అలంకార బద్ధంగా చెప్పడంలో అసత్యాన్ని చెప్పాయనుకోవలెనా? అసత్యాన్ని చెప్పినప్పుడల్లా అలంకార బద్ధంగా అన్వయం చేసుకోవలెనా?

ఆత్మ అంటే ఏమిటో తెలియక నేతి క్రమాన్ని ఆశ్రయిస్తున్నప్పుడు, లక్షణాలు కాని, ఆయా లక్షణాలు అది కల్గివుందని గుర్తించడం ఎలా జరిగింది?

ఏ విధంగానూ వూహించరాని దాన్ని ఉన్నదని భావించడం ఎలా జరిగింది?

భావాలు కూడా మిథ్య అయినప్పుడు బ్రహ్మభావం ఎందుకు మిథ్యకాదు? అది ఏల ఆభాసకాదు? కలకంటే హీనమైన వూహాకల్పిత బ్రహ్మాన్ని అసత్యమని ఏల అనుకోరాదు? అది వున్నదనుకోడానికి దాఖలా యేమిటి?

బ్రహ్మ జ్ఞానాన్ని పొందేదెవరు? ఆ పొందేది మనసయితే, ఆ మనసూ, బ్రహ్మమూ వేర్వేరా, కాదా?

బ్రహ్మజ్ఞానమంటే ఏమిటి? బ్రహ్మమంటే ఏమిటో తెలియనప్పుడు, దాన్ని గురించిన జ్ఞానమంటే ఏమిటి? బ్రహ్మమూ, దాన్ని గురించిన జ్ఞానమూ ఒక్కటేనా? వేర్వేరా? బ్రహ్మజ్ఞానమనేది విషయ జ్ఞానమా, లేక నిర్విషయజ్ఞానమా?

బ్రహ్మజ్ఞానం పొంది అమరులైన వారెవరైనా మనకు దర్శనమిస్తారా? లేక, కుండల్లో, చెట్లలో పుట్టినట్లు చెప్పబడిన వారే మనకు దాఖలాగా వర్తిస్తారా?

స్వయం సమ్మోహనస్థితి (autohypnosis) వంటి సమాధి స్థితికి చేరినపుడు మనస్సే బ్రహ్మమవుతుందా? మనస్సు యొక్క నిర్వికల్పదశ అంటే అదేనా? అదేనా ఆత్మజ్ఞానస్థితి?

చరాచరాలన్నీ మనస్సు అయినపుడు, మనస్సు బ్రహ్మమైనపుడు చరాచర వస్తువు లేల బ్రహ్మంకావు? అవి మిథ్య ఎలా అవుతాయి? వస్తువులు లేకపోతే మనస్సు, మనస్సు లేకపోతే బ్రహ్మం కూడా లేనట్లేనా? లేక బ్రహ్మం లేకపోతే మనస్సు, మనస్సు లేకపోతే వస్తువులు లేనట్లా?

అద్వైత ప్రతిపాదన మీదినుంచి మనకు ఇలాంటి ప్రశ్నలెన్నో వస్తాయి. కాని అద్వైతాన్ని పరిశీలించడం ఈ వ్యాసలక్ష్యం కాదని ఇంతకుముందే చెప్పుకున్నాం. అద్వైతమూ, భౌతికవాదమూ ఒక్కటేననే నయాశాంకరుల వాదాన్ని పరిశీలించడమే మన లక్ష్యపరిధి. అద్వైతాన్ని పరిశీలించకుండా మనం ఎందుకు వదలి వేశామా అన్న శంక అభినయ శాంకరుల మధ్య మొలుచు కొచ్చిందట. అందువల్ల, అద్వైత ప్రతిపాదన అసలు ఎలా వుంటుందో చూపడానికే స్థూలంగా మాయావాదాన్ని అద్వైతాన్ని మనం స్పృశించాం.

ఇంతవరకు మనం చూచిన దాన్ని బట్టి బుద్ధివున్న వాడెవ్వడూ అద్వైత మాయా వాదాన్ని భౌతికవాదం దరిదాపులకైనా చేరనీయడని తేలుతుంది. అంతేకాదు, మతిభ్ర ష్టుడికి తప్ప, సాదా మనిషి కెవరికయినా అది ప్రపంచ మిథ్యావాదంగా, అభౌతిక బ్రహ్మవాదంగా గుర్తించ వీలవుతుంది.

ఇంతకూ అద్వైతాన్నీ, మాయావాదాన్నీ అసలు ప్రతిపాదించినవాడు శంకరుడు కాడు, గౌడపాదుడే నన్న విషయం నయాశాంకరు లిప్పటికైనా గుర్తించాలి. అది గుర్తించకుండా ''శంకరాద్వైతం, శంకరాద్వైతం'' అంటూ భజన చేసినందువల్ల

అద్వైతం శంకరుడిది కాజాలదు. మాయావాద ప్రచారాన్ని ముమ్మరం చేయడమే శంకరుడు చేసిన ఘనకార్యం. ఈ నిర్ణయంలో మనం సురేంద్రనాథ దాస్ గుప్తాతో ఏకీభవిస్తాం.

A History of Indian Phliosophy (Vol. I) లో దాస్ గుప్తా యిలా వ్యాఖ్యానించాడు.

"Gaudapada asserts clearly and probably for the first time among Hindu thinkers, that the world does not exist in reality, that it is maya, and not reality. Sankara expounded this doctrine in his elaborate commentaries on the Upanishads and the Brahma Sutra, but he seems to me to have done little more than making explicit the doctrine of maya,"

అందులోనే మరొక చోట కూడ యిలా అంటాడు.

Reason with Sankara never occupied the premier position; its value was considered only secondary, only so far as it helped one to the right understanding of the revealed scriptures, the Upanishads... Sankara accepted Gaudapada's conclusions, but did not develop his dialectic for a positive proof of his thesis... (He) never tries to prove that the world is maya, but accepts it as Indisputable."

కాబట్టి గౌడపాదుడు చెప్పనిది, శంకరుడు కొత్తగా చెప్పింది ఏమీలేదు. మాయావాదజపం మాటి మాటికీ చేయడమే శంకరుడు చేసిన ఘనకార్యం. అది వినా, ఆయన ప్రపంచం మాయ అనే సూత్రాన్ని రుజువు చేయడానికి ప్రయత్నం కూడా చేయలేదు.

అద్వైతం (nondualism) ఏకత్వవాదం (monism) కాదు. అద్వైతుల బ్రహ్మం పదార్థంకాదు. అద్వైత మాయావాదం ప్రకారం పదార్థం మిథ్య. అందువల్ల అద్వైతాన్ని భౌతికవాదంగా, వాస్తవికవాదంగా పరిగణించడానికి వీలులేదు. ★

## WHO's data on deaths

Japan's women live longest, Hungry has the highest suicide rate and Venezuela has the most dangerous drivers, according to a World Health Organization survey, reports AP.

British women die of breast cancer almost twice as often as their Spanish sisters, the death rate for heart disease in Austria is half that of the USA while mortality from cirrhosis and other liver diseases is highest in Chile and lowest in Iceland.

**IN THE NEWS**

# Punch, aged 150, keeps laughing



A phrase was given to the language with this 1895 cartoon published in Punch, captioned - Right Reverend Host: "I'm afraid you've got a bad egg, Mr Jonesi" The Curate: "Oh no, my lord, I assure you! Parts of it are excellent!"

**LAKSHADWEEP(1)**

Turnout-82.44%
Cong.I(1) 50.55%
JD(0) 49.45%

**MADHYA PRADESH(40)**

Turnout-41.83%
Cong.I(27) 47.28%
BJP(12) 43.73%
JD(0) 4.72%
CPI(0) 0.44%
CPM(0) 0.02%
BSP(1) 2.76%
Others(0) 0.41%

**MAHARASHTRA(47/48)**

Turnout-47.90%
Cong.I(36) 46.02%
BJP(5) 19.5%
SJP(0) 0.71
JD(1) 10.61%
CPI(0) 0.99%
CPM(1) 1.28%
PWP(0) 0.17%
SHS(4) 7.82%
BSP(0) 0.45%
Others(0) 12.44%

**MANIPUR (2)**

Turnout-58.96%
Cong.I(1) 44.75%
BJP(0) 9.44%
SJP(0) 0.81%
JD(0) 21.63%
MRP(1) 23.37%

**MEGHALAYA(2)**

Turnout-36.42%
Cong.I(2) 59.26%
BJP(0) 9.93%
CPI(0) 1.80%
Others(0) 29.01%

**MIZORAM(1)**

Turnout-55.60%
Cong.I(1) 39.81%
JD(0) 24.55%
MNF(0) 35.64%

**NAGALAND(1)**

Turnout-76.43%
Cong.I(0) 44.34%
BJP(0) 3%
NPC(1) 52.67%

**ORISSA(20/21)**

Turnout-49.49%
Cong.I(12) 44.36%
BJP(0) 9.97%
SJP(0) 3.76%
JD(6) 34.70%
CPI(1) 3.28%
CPM(1) 2.13%
JMM(0) 0.27%
BSP(0) 0.15%
Others(0) 1.39%

**PONDICHERRY (1)**

Turnout-75.67%
Cong.I(1) 46.49%
BJP(0) 1.73%
SJP(0) 0.85%
DMK(0) 31.77%
PMK(0) 2.99%
Others(0) 16.57%

**RAJASTHAN (25)**

Turnout-45.56%
Cong.I(13) 44.98%
BJP(12) 41.87%
SJP(0) 3.30%
JD(0) 5.94%
CPI(0) 0.13%
CPM(0) 0.69%
BSP(0) 0.12%
Others(0) 2.56%

**SIKKIM (1)**

Turnout-55.20%
CPM(0) 3.04
SSP(1) 93.58%
Others(0) 3.38%

**TAMIL NADU (39)**

Turnout-60.71%
Cong.I(28) 43.46%
BJP(0) 1.68%
SJP(0) 0.16%
JD(0) 2.97%
CPI(0) 2.08%
CPM(0) 2.53%
MUL(0) 0.25%
ADMK(11) 18.49%
DMK(0) 23.86%
PMK(0) 3.14%
BSP(0) 0.02%
Others(0) 1.36%

**TRIPURA (2)**

Turnout-62.87%
Cong.I(2) 85.96%
BJP(0) 3.10%
CPM(0) 6.79%
Others(0) 4.14%

**UTTAR PRADESH(82/85)**

Turnout-42.21%
Cong.I(5) 19.94
BJP(50) 35.27%
SJP(4) 11.09%
JD(22) 23.04%
CPI(1) 1.09%
CPM(0) 0.80%
BSP(0) 8.44%
Others(0) 0.32%

**WEST BENGAL (42)**

Turnout-73.15%
Cong.I(5) 36.60%
BJP(0) 11.66%
SJP(0) 0.21%
JD(0) 1.19%
CPI(3) 3.77%
CPM(27) 35.99%
RSP(4) 4.64%
FBL(3) 3.75%
Others(0) 2.01%

★ ★ ★

MISIMI/మిసిమి RNI Regd No.45042/90 Telugu Monthly Hyderabad-500 020

Postal Regd. No.H/SD/191

